RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 268 పేజీలు - 08 గురువారం 21 ఆగస్టు 2025

## నిజాంసాగర్ 16 గేట్లు ఎత్తివేత

తొలి అక్షరం/కామారెడ్డి,ఆగస్టు20: కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో 16 గేట్లను పైకి ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నట్లు- నీటిపారుదల శాఖ ఈఈ సాలోమన్ తెలిపారు. బుధవారం సాయంత్రానికి ఎగువ ప్రాంతాల నుంచి సాగర్‌లోకి 71,200 క్యూసెక్కుల వరద వచ్చి చేరడంతో 12, 16, 20 గేట్లు-, 7, 8, 1 గేట్లను ఎత్తి 1,00600 క్యూసెక్కుల నీటిని మంజీరా నదిలోకి వదులుతున్నట్లు- చెప్పారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405 అడుగులు (17.802 టీ-ఎంసీలు) కాగా.. ప్రస్తుతం 1403 అడుగులు (15.612 టీ-ఎంసీలు)గా నమోదు అయినట్లు- అధికారులు తెలిపారు.



## సభలో ప్లకార్డులు, బ్యానర్లు నిషేధం

సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించొద్దు

విపక్షాలకు స్పీకర్ ఓం బిర్లా సూచన




## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ నామినేషన్

- ప్రధాని మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ తదితరుల హాజరు

తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 20: ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ బుధవారంనాడు తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, మిగతా2లో...





## ఫలించిన తెలంగాణ ఎంపిల పోరాటం

50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా

ఎంపిలను అభినందించిన మంత్రి తుమ్మల

తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్20: రాష్ట్రంలో రైతులకు తగినంత యూరియా సరఫరా చేయాలంటూ కేంద్రంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు చేసిన మిగతా2లో...

## హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

హైటెక్ సిటీ కడతామన్నా వ్యతిరేకించారు

అభివృద్ధిని కొనసాగించాలన్నదే మా పట్టుదల

మూసీ ప్రక్షాళనతో ముందుకు సాగుతాం

మరింత సుందర నగరంగా తీర్చిదిద్దుతాం

ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయ శంకుస్థాపనలో రేవంత్



తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్20: గూగుల్ లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్దపదవుల్లో ఉన్నారని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఏపి సిఎం చంద్రబాబు నాయుడు, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని అన్నారు. గచ్చిబౌలిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ ఆఫీసులకు సిఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువుకోవాలని పలు సంస్థలు నిర్మించారని, రాజీవ్ గాంధీ వల్లే ఇండియాలో ఐటి రంగం అభివృద్ధి చెందిందని తెలియజేశారు. మిగతా2లో...

## సాదాబైనామాలపై స్టే ఎత్తివేత

త్వరలోనే 4లక్షల సాదాబైనామాలపై నిర్ణయం

మంత్రి పొంగులేటి వెల్లడి




## ఆన్‌లైన్ గేమ్‌లకు ఇక చెక్

- లోక్‌సభలో బిల్లు ప్రవేశ పెట్టిన కేంద్రమంత్రి



తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 20: ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ఆగడాలు పెచ్చు మీరిన వేళ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు - 2025'ను కేంద్ర ఐటీ-, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ప్రధాన లక్ష్యం.. ఈ - స్పోర్ట్స్, సోషల్ గేమ్స్‌కు ప్రోత్సాహం, ఆన్‌లైన్ మనీ గేమ్స్‌పై నిషేధం విధిస్తారు. అలాగే యువత, కుటుంబాలను ఆర్థిక, మానసిక, సామాజిక ముప్పుల నుంచి రక్షించడమే లక్ష్యంగా ఈ బిల్లును తీసుకు వస్తున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, ఫాంటసీ స్పోర్ట్స్, రమ్మీ, పోకర్ వంటి గేమ్స్‌పై నిషేధం విధిస్తారు. ఈ - స్పోర్ట్స్‌కి అధికారిక గుర్తింపు, అలాగే శిక్షణా కేంద్రాలు, అకాడమీలు, పరిశోధన కేంద్రాల ఏర్పాటు-కు మార్గం సుగమం అవుతుంది. సోషల్, విద్యా గేమ్స్ అభివృద్ధికి కేంద్రం మద్దతు మిగతా2లో...



## రాజీవ్‌కు సిఎం తదితరుల నివాళి

తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 20: మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా... సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితరులు ఘనంగా నివాళి అర్పించారు. రాజీవ్ ఆశయాలను ముందుకు తీసుకుని వెళతామని, రాహుల్‌ను ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, మండలి ఛీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్డెక్కారు

ఎరువుల కోసం మళ్లీ క్యూల కట్టారు

కాంగ్రెస్ చరిత్రలో రైతులను ఆదుకున్న దాఖలా లేదు

ఈ దురవస్థలపై రైతన్నలు బాగా ఆలోచించాలి

కెసిఆర్ పాలనలో ఇంతటి దైన్యం ఏనాడూ రాలే

మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 20: పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదని.. మరి ఈ పరిస్థితి రాష్ట్రంలో ఎందుకు వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కోరుతున్నానన్నారు. హైదరాబాద్ నందినగర్ లోని నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. గత రెండునెలలుగా తెలంగాణలో ఊరు, ఏ పల్లె చూసినా తండోపతండాలుగా రైతులు, వారి కుటుంబ సభ్యులు మిగతా2లో...



## ఢిల్లీ సీఎం రేఖా గుప్తాపై దాడి..

గట్టిగా చెంపదెబ్బ కొట్టి.. జుట్టు పీకేశాడు

తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 20: ఢిల్లీ సీఎం రేఖా గుప్తాపై ఇవాళ దాడి జరిగింది. సీఎం నివాసంలో జన్ సున్వాయి కార్యక్రమం సమయంలో ఆ అటాక్ జరిగింది. మిగతా2లో...

## దేశ రాజకీయాల్లో చక్రం తిప్పుతున్న సిఎం రేవంత్



రాహుల్ గాంధీ

తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 20: ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అనతి కాలంలోనే దేశ రాజకీయాల్లోకి దూసుకెళుతున్నారు. ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ సైతం ఒక దశలో శభాష్ అంటూ సిఎం రేవంత్‌ను ప్రశంసించారు. మొన్నటి వరకూ బిసి రిజర్వేషన్ల బిల్లు, తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఉప రాష్ట్రపతి పదవికి 'ఇండి' కూటమి అభ్యర్థి

మిగతా2లో...

## హైదరాబాద్‌లో మరో భారీ ఇన్వెస్ట్‌మెంట్ స్కాం

ఏవి సొల్యూషన్స్ , ఐఐటి క్యాపిటల్స్ పేరుతో బురిడీ

సుమారు 850 కోట్లు వసూలు చేసినట్లు గుర్తింపు




తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 20: హైదరాబాద్‌లో మరో భారీ ఇన్వెస్ట్‌మెంట్ స్కాం వెలుగు చూసింది. మాదాపూర్‌లో ఆధారంగా పనిచేసిన ఏవి సొల్యూషన్స్ , ఐఐటి క్యాపిటల్స్ పేరుతో పెట్టుబడిదారులను మోసగించిన ఘటన వెలుగులోకి వచ్చింది. సమాచారం ప్రకారం, 3200 మందికి పైగా బాధితుల నుండి సుమారు 850 కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు- అధికారులు గుర్తించారు. పెట్టుబడులు అన్నీ సురక్షితంగా ఉంటాయని, స్టాక్ మార్కెట్‌లో పెట్టితే అధిక లాభాలు వస్తాయని మాయ మాటలు చెప్పి డిపాజిటర్లను ఆకర్షించారు. పెట్టుబడిదారుల నుండి మిగతా2లో...

# సభలో ప్లకార్డులు, బ్యానర్లు నిషేధం

## సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించొద్దు

## విపక్షాలకు స్పీకర్ ఓం బిర్లా సూచన



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 20:** జూలై 21న ప్రారంభమైనప్పటి నుంచి ఉభయ సభల్లో బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్‌ఐఆర్ ప్రక్రియపై చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే ప్రభుత్వం మాత్రం చర్చకు అంగీకరించడం లేదు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ హౌస్‌లో, వెలుపల ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని నిరసనలు కొనసాగిస్తున్నారు. వారి నిరసనలతో పార్లమెంటు దద్దరిల్లుతోంది. దీంతో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభను వాయిదాల పర్వం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో హౌస్‌లోకి బ్యానర్లు, ప్లకార్డులను తీసుకురావద్దని ప్రతిపక్ష ఎంపీలను బుధవారం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా కోరారు. చర్చలు సజావుగా సాగేందుకు ప్రతిపక్ష సభ్యులు సహకరించాలని స్పీకర్ కోరారు. ఎస్‌ఐఆర్‌పై చర్చకు డిమాండ్ చేస్తూ.. ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయడంతో సభకు అంతరాయం కలిగిందని స్పీకర్ తెలిపారు. కాగా, ఈ సందర్భంగా చెక్క కర్రలతో కట్టిన బ్యానర్లు సభలో సముచితం కాదు. మీలో చాలామంది నినాదాలు చేస్తారు, కర్రలు, ప్లకార్డులు, బ్యానర్లు తీసుకువస్తారు. కానీ వీటిని ఇలా సభకు తీసుకురావడం తగిన చర్య కాదు. మీరందరూ రాజకీయ పార్టీలకు చెందినవారు కాబట్టి.. మీరు సభకు సహకరించాలి అని స్పీకర్ ఓంబిర్లా ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి వ్యాఖ్యానించారు.

# ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ నామినేషన్

(మొదటి పేజీ తరువాయి)

నితిన్ గడ్కరి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు మంత్రుల సమక్షంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను రాధాకృష్ణన్ సమర్పించారు. నామినేషన్ ప్రక్రియలో భాగంగా నాలుగు సెట్ల పేపర్లు దాఖలు చేశారు. తొలి సెట్‌కు చీఫ్ ప్రపోజర్‌గా ప్రధాని ఉన్నారు. నామినేషన్ పత్రాల దాఖలుకు ముందు సీపీ రాధాకృష్ణన్ ప్రేరణా స్థల్ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళు లర్పించారు. నామినేషన్ పత్రాల దాఖలు అనంతరం సీపీ రాధాకృష్ణన్ విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేసారు. నామినేషన్ పత్రాల దాఖలుకు మంత్రులు, ఎన్డీయే నేతలతో కలిసి వెళ్లామని, ఉపరాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ వన్నెతెస్తారని, దేశం మరింత ప్రగతి పథంలోకి వెళ్తుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నికల జరగనుండగా, విపక్ష అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని నిలిపారు. ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీపీ రాధాకృష్ణన్‌ను టీడీపీ ఎంపీలు అభినందించారు. ఆయన నామినేషన్ పత్రాలపై కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు, తెన్నేటి కృష్ణప్రసాద్ సంతకాలు చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్‌కే తాము మద్దతిస్తామని వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మూడ్రోజుల క్రితమే తమ పార్టీ అధినేత జగన్‌కు ఫోన్ చేసి మద్దతు కోరారని.. జగన్ ఆ మేరకు హామీ ఇచ్చారని తెలిపారు. ఒకసారి హామీ ఇచ్చిన తర్వాత తమ వైఖరి మార్చుకోబోమని స్పష్టంచేశారు.

# ఆన్‌లైన్ గేమ్‌లకు ఇక చెక్

(మొదటి పేజీ తరువాయి)

తెలుపుతోంది. తద్వారా భారతీయ విలువలతో గేమ్స్ ప్రోత్సాహం అందిస్తుంది. ఆన్‌లైన్ మనీ గేమ్స్ ప్రకటనలు, లావాదేవీలు నిషేధం - బ్యాంకులు, పేమెంట్ సిస్టమ్స్ బ్లాక్ చేస్తారు. కేంద్ర స్థాయిలో ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ- ఏర్పాటు-కు సంసిద్ధత. నిబంధనల ఉల్లంఘనకు జైలు శిక్షలు, రూ. కోట్లాది జరిమాన విధిస్తారు. డిజిటల్ ఇండియాలో సమతుల్యత, వినూత్నతకు ప్రోత్సాహం, సమాజ రక్షణకు ఈ బిల్లు పాటు-పడుతుందని కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ స్పష్టం చేశారు.

# ఢిల్లీ సీఎం రేఖా గుప్తాపై దాడి..


(మొదటి పేజీ తరువాయి)

తన సమస్యను చెప్పుకునేందుకు వచ్చిన ఓ వ్యక్తి సీఎం రేఖా గుప్తాపై అకస్మాత్తుగా దాడి చేశాడు. ఆ వ్యక్తి 30 ఏళ్ల ఉంటాడని బీజేపీ నేతలు చెబుతున్నారు. సీఎంపై దాడి చేసిన వ్యక్తిని.. అక్కడ ఉన్న సీఎం సిబ్బంది తక్షణమే అదుపులోకి తీసుకున్నారు. పబ్లిక్ మీటింగ్‌లో సమస్య చెప్పుకునేందుకు వచ్చిన వ్యక్తి ఎందుకు దాడికి పాల్పడ్డారన్న కోణంలో విచారణ నిర్వహిస్తున్నారు. గట్టిగా రెండు సార్లు ఆమె చెంపపై కొట్టినట్లు తెలుస్తోంది. జుట్టు పట్టుకుని మరీ బాదినట్లు చెబుతున్నారు. జుట్టు పట్టి పీకడంతో.. తలకు గాయాలైనట్లు తెలుస్తోంది.

# సాదాబైనామాలపై స్టే ఎత్తివేత

## త్వరలోనే 4లక్షల సాదాబైనామాలపై నిర్ణయం

## మంత్రి పొంగులేటి వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 20:** సాదా బైనామాలపై తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది.. సాదా బైనామాలపై గతంలో విధించిన స్టే ఎత్తేస్తూ నిర్ణయం తీసుకుంది కోర్టు. హైకోర్టు తాజా నిర్ణయంతో ఇప్పటికే పెండింగ్ లో ఉన్న తొమ్మిదిన్నర లక్షల దరఖాస్తులకు ఊరట లభించనుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 నవంబర్ 10 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించింది. ఆ తర్వాత సాదా బైనామాలపై స్టే విధించింది హైకోర్టు. సాదా బైనామాల అంశంపై బుధవారం విచారణ జరిపిన హైకోర్టు స్టే ఎత్తేస్తూ తీర్పు వెల్లడించింది. ఆర్ ఓ ఆర్ చట్టంలో సాదా బైనామా అంశాన్ని పొందుపర్చక పోవడంతో.. సుమారు తొమ్మిదిన్నర లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగులో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పుడు సాదాబైనామాలపై ఉన్న స్టే ఎత్తేస్తూ హైకోర్టు నిర్ణయం తీసుకోవడంతో గత కొన్నేళ్లుగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు మోక్షం లభించనుంది. ఇదిలా ఉండగా.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సాదాబైనామాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే 4 లక్షల సాదాబైనామాలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల సమయంలో సాదాబైనామాలు క్లియర్ చేస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే సాదాబైనామాలపై హైకోర్టు స్టే ఉండటంతో ఈ అంశం పరిష్కారానికి ప్రభుత్వానికి ఇబ్బంది ఉండేది. ఇప్పుడు కోర్టు తీర్పుతో సాదాబైనామాలను క్లియర్ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ వచ్చిందని చెప్పాలి.

# దేశ రాజకీయాల్లో చక్రం తిప్పుతున్న సిఎం రేవంత్: రాహుల్ గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

కావడం గమనార్హం. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న సంకల్పాన్ని చూసి రాహుల్ ముగ్ధుడయ్యారు. రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు పెట్టి కేంద్రానికి పంపించడమే కాకుండా ఆ తర్వాత మంత్రివర్గం ముసాయిదా ఆర్డినెన్స్‌ను గవర్నర్ ద్వారా కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు పంపించడం జరిగింది. అంతేకాకుండా బిసి రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయడం, దీనికి ప్రత్యేక రైలు ద్వారా కార్యకర్తలను తీసుకుని రావడం పట్ల కూడా అధిష్టానం సంతోషంగా ఉందని తెలిసింది. ఇదిలాఉండగా ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక విషయంలోనూ రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించారని తెలిసింది. ఇటీవల ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్ళినప్పుడు న్యాయకోవిధుడైన జస్టిస్ సుదర్శన్ రెడ్డిని పోటీకి పెడితే బాగుంటుందని అధిష్టానం దృష్టికి తెచ్చినట్లు సమాచారం. పొరుగు రాష్ట్రమైన తమిళనాడు నుంచి రాధాకృష్ణన్ ఎన్డీయే అభ్యర్థిగా ఉంటే తెలంగాణ నుంచి 'ఇండి' అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని పోటీకి పెట్టాలని సూచించారట. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించిన అభ్యర్థి పట్ల పార్టీ అధిష్టానం సానుకూలంగా స్పందించింది. దీంతో ముఖ్యమంత్రి సోమవారం జస్టిస్ సుదర్శన్ రెడ్డి నివాసానికి వెళ్ళి చర్చలు జరిపారు. ఈ మేరకు మంగళవారం జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఢిల్లీకి వెళ్ళడం జరిగింది. ఈ నెల 21న (గురువారం) జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నారు. ముఖ్యమంత్రి కూడా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. **ఆంధ్రకూ ఆదర్శం..** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన మరి కొన్ని పథకాలూ ఇతర రాష్ట్రాలకూ ఆదర్శనంగా నిలుస్తున్నాయి. ఉదాహరణకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో, స్వాతంత్ర్య దినోత్సవం రోజు నుంచి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వమూ ఈ పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. రైతు భరోసా వంటి పథకాలనూ ఇతర రాష్ట్రాలూ పరిశీలిస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూపుతున్న చొరవ పట్ల కాంగ్రెస్ అధిష్టానం సంతోషంగా ఉందని తెలిసింది.

# హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

(మొదటి పేజీ తరువాయి)

మన ఐటి నిపుణులు పనిచేయడం ఆపేస్తే అమెరికా స్తంభించిపోతుందని, హైదరాబాద్ ను విశ్వనగరంగా నిర్మించుకోవాలని అన్నారు. హైటెక్ సిటి కట్టినప్పుడు అవహేళన చేశారని, హైదరాబాద్ దాహార్తి కోసం కృష్ణానదీ నుంచి నీటిని తరలించారని గత ప్రభుత్వాన్ని విమర్శించారు. హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో పోటిపడుతోందని కొనియాడారు. రాష్ట్రంలో శాంతిభద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చామని, రాబోయే పదేళ్లలో బిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దుతామని చెప్పారు. మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారని మూసీ నది మురికిలో బతకాలని పేదలు ఎందుకు అనుకుంటారని రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణ రైజింగ్ 2047 తో అభివృద్ధి చేసుకుందామని, మూసీ పరివాహక ప్రాంతంలో నైట్ ఎకానమీ రావాలని ప్రభుత్వం కోరుకుంటుందని అన్నారు. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలని అధికారులకు సూచించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవు అని అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తోందని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకునే వారికి ప్రజలే అడ్డుకట్ట వేయాలని, మూసీ ప్రక్షాళన, ఫ్యూచర్ సిటి నిర్మాణం కొంతమందికి ఇష్టం లేదని మండిపడ్డారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి 2047 ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని, హైదరాబాద్ పాతబస్తీ.. ఓల్డ్ సిటి కాదని.. ఒరిజనల్ సిటి అని ప్రశంసించారు. మూసీ ప్రక్షాళనతో ఓల్డ్ సిటికి పూర్వ వైభవాన్ని తీసుకొస్తామని హామి ఇచ్చారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపించబోతున్నామని, అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించబోతున్నామని చెప్పారు. ప్రభుత్వానికి రూపాయి ఖర్చు లేకుండా కార్యాలయాలు నిర్మిస్తున్నామని, నగర అభివృద్ధిని అడ్డుకునే వారు మనకు శత్రువేనని రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు.

# ఫలించిన తెలంగాణ ఎంపిల పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

పోరాటం ఎట్టకేలకు ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసేందుకు కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మొత్తం ఈ వారంలో తెలంగాణకు సరఫరా చేస్తామని సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీంతో కర్ణాటక నుంచి 10,800 మెట్రిక్ టన్నుల యూరియా షిప్ మెంట్ ప్రారంభం కానుంది. ఈ వారంలో మరో మూడు షిప్‌మెంట్‌ల ద్వారా యూరియా సరఫరాకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు ఆదేశాలు జారి చేసింది. రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ ఎంపీలు ఆందోళనలకు దిగారు. దీంతో తెలంగాణ రైతాంగం యూరియా కోసం పడుతున్న కష్టాలు దేశానికి తెలిసింది. దీంతో కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిత్వ శాఖ స్పందించింది. కేంద్రం తెలంగాణకు భారీగా యూరియా సరఫరా చేయడంపై రాష్ట్ర ఎంపీలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. ప్రతి పక్ష పార్టీలు రాజకీయ స్వార్థం కోసం చేసే కుట్రలపై ఆలోచన చేయాలంటూ రైతాంగానికి ఆయన కీలక సూచన చేశారు. తెలంగాణకు కేటాయించిన యూరియా సకాలంలో సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష కారణంగానే రైతులకు ఇబ్బందులు ఏర్పాడ్డాయని తెలిపారు. తెలంగాణ రైతుల శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటు-oదని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. తెలంగాణలో రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రంలోని మోదీ సర్కార్ మీనమేషాలు లెక్కిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంలోని అగ్రనేతలు ఆరోపించారు. అంతేకాకుండా.. బీజేపీ యేతర పాలిత రాష్ట్రలపై మోదీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందంటూ వారు మండిపడ్డారు. యూరియా కొరతపై దేశ రాజధాని ఢిల్లీ సాక్షిగా నిలదీయాలంటూ పార్టీ ఎంపీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే.

# కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్డెక్కారు

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కడికక్కడ అవస్థలు పడుతున్న పరిస్థితి, దయనీయమైన పరిస్థితి దేశం, రాష్ట్రం మొత్తం చూస్తున్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిల్ల రాజకీయాలు చేయడం తెలుసు. బురదజల్లడం తెలుసు. కానీ, పనికివచ్చే ఒక్క పని చేతకాదని స్పష్టంగా తేలిపోయింది. చాతకాని కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వల్ల రైతులు ఒక బస్తా ఎరువు దొరక్క ఆగమాగమవుతున్న పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తున్నది. చివరికి పంట అమ్ముకోవాలి.. పంట కొనాలే ప్రభుత్వం అంటే రైతులు అధికారుల కాళ్లపై పడే దుస్థితి ఉందన్నారు. నేడు ఎరువుల బస్తాల కోసం కూడా ఎక్కడికక్కడ రైతులు కాళ్లావేళ్లపడి అధికారులను బతిమిలాడుకునే పరిస్థితి కనిపిస్తున్నది. అధికారుల కాళ్లు పట్టుకునే దౌర్భాగ్యమైన పరిస్థితి కనిపిస్తున్నదని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ చరిత్ర ఎన్నడూ కూడా రైతుల విషయంలో సానుకూలమైన చరిత్ర కాదు. రైతులకు మేలు చేసే చరిత్ర కాదు. ఇవాళ మళ్లీ ఒకసారి ఆనాటి రోజులు తెస్తామని హామీ ఇచ్చిందో కాంగ్రెస్ పార్టీ.. దానికి అనుగుణంగానే.. ఆనాడు అర్ధరాత్రి బాయికాడ పండుకునే దుస్థితి ఉండెనో.. ఇవాళ మరోసారి చివరి మహిళా రైతు ఎరువుల దుకాణం వద్ద పడుకునే దుస్థితి కూడా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పతనం మూలాన కనిపిస్తున్నది. కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వంలో ఆరు నెలల ముందే బఫర్ స్టాక్ తెప్పించి ఎక్కడికక్కడ గోదాములను సీజన్ మొదలుకాక ముందే నింపి పెట్టేది. భారత్‌లో ఎక్కడ యూరియా దొరికినా అక్కడి నుంచి తెప్పించి.. రైతుల కడుపులో చల్లకదలకుండా కూర్చునే విధంగా.. ఇంటికే ఎరువుల బస్తాలు పంపిన పరిస్థితిని కేసీఆర్ పాలనలో చూశాం. 4లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థం ఉన్నది మేం బాధ్యతలు చేపట్టిననాడు. రైతులకు మేలు జరగాలని 24లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి సంవత్సరం, సంవత్సరన్నర లోపే తీసుకెళ్లిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని కెటిఆర్ గుర్తు చేశారు. గోదాములు ఉన్నా, రైతువేదికలున్నా, కష్టపడే రైతులు ఉన్నా.. కేసీఆర్ కష్టపడి చేయించిన మిషన్ కాకతీయ చెరువులు, అద్భుతంగా కట్టిన కాళేశ్వరంతో సహా ప్రాజెక్టులు కళకళలాడుతున్నా.. కానీ, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వానాకాలం సీజన్ మొదలైనా దున్నపోతుపై వానపడ్డట్లుగా ఉన్నది. కనీసం ప్లానింగ్ లేదు. సమీక్ష లేదు, సన్నద్ధ లేదు. ఎక్కడ ఆలోచన, ప్రణాళిక లేదు. ప్రణాళిక, అనుభవ రాహిత్యం, పరిపాలన చేతగానితనం, ఇతర అంశాలపై దృష్టిపెట్టడం వల్ల ఇవాళ రాష్ట్రంలో రైతులు అవస్థలు పడుతున్నరు. ఒక్కటంటే ఒక్కరోజు ముఖ్యమంత్రి వ్యవసాయంపై, ఎరువులపై సమీక్ష చేయలేదు. కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి విజ్ఞప్తి చేసింది లేదు. పేరుకు రాహుల్ గాంధీనికి కలిసేందుకు వెళ్లి.. ఏదో కాగితం ఇచ్చి రావడం కాదు. సీనియస్‌గా, సిన్సియర్‌గా ఇక్కడ ఏ పరిస్థితి ఉంది? ఎట్లా వ్యవసాయ విస్తరణ కేసీఆర్ హయాంలో జరిగింది? దానికి అనుగుణంగా ఎంత ఎరువు కావాలనే ఇండెంట్ ప్రభుత్వం నుంచి వెళ్లలేదు. ముందస్తు ప్రణాళిక తయారు చేయలేదు. దాని ఫలితంగానే రాష్ట్రంలో ఎరువుల కొరత కనిపిస్తుంది. కేసీఆర్ ఉన్న పదేళ్లు ఎన్నడూ లైన్లు లేవు. ఎరువుల కోసం కొట్లాడుకునే పరిస్థితి లేదు. పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కేటీఆర్ కోరారు.

# హైదరాబాద్‌లో మరో భారీ ఇన్వెస్ట్‌మెంట్ స్కాం


(మొదటి పేజీ తరువాయి)

సేకరించిన డబ్బును నిజమైన పెట్టుబడులుగా మార్చకుండా, నకిలీ అకౌంట్లలోకి మళ్లించారు. స్టాక్ మార్కెట్‌లో బలమైన కంపెనీల ద్వారా లాభాలు వస్తాయని ప్రచారం చేసినప్పటికీ, వాస్తవానికి మొత్తం మోసపూరిత కార్యకలాపమేనని అధికారులు ధృవీకరించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు, ఏవి సొల్యూషన్స్ డైరెక్టర్ గడ్డం వేణుగోపాల్ను పోలీసులు అరెస్ట్ చేశారు. అలాగే ఐఐటి క్యాపిటల్ -టెక్నాలజీస్ ఎం.డి శ్రియస్ పాల్ను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఏవి సొల్యూషన్స్‌కి అనుబంధంగా దాదాపు 10 షెల్ కంపెనీలు ఏర్పాటు- చేసినట్లు- దర్యాప్తులో తేలింది. ఈ కంపెనీల ద్వారా దేశంలో సేకరించిన నిధులను విదేశాలకు తరలించినట్లు- అధికారులు గుర్తించారు. ఏవి సొల్యూషన్స్, శ్రీనివాస అనల్టిక్, ట్రేడ్బుల్ -టె-క్నాలజీ, ఐఐటి క్యాపిటల్ -టె-క్నాలజీ పేర్లతో డబ్బులు వసూలు చేసినట్లు- సమాచారం. ఈ సంస్థలు తమను ఇఊ÷ూ, ఊ÷ూఇఒ లో నమోదు అయిన కంపెనీలుగా ప్రచారం చేసుకొని ప్రజలను నమ్మించారు. కానీ వాస్తవానికి పెట్టు-బడులు అన్నీ మోసపూరిత పథకాలే. పలు రాష్ట్రాల్లో కూడా ఈ కంపెనీలు ఇలాంటి మోసాలకు పాల్పడినట్లు- తెలుస్తోంది.

# ఏసిబికి పట్టుబడ్డ అటవీశాఖ ఉద్యోగి

**తొలి అక్షరం/సూర్యాపేట,ఆగష్టు20:** కోదాడలో ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అటవీశాఖ ఉద్యోగి లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. బుధవారం జరిగిన ఈ దాడులకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. కోదాడలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా పని చేస్తున్న వెంకన్న చెట్ల వ్యాపారి నుంచి రూ. 20 వేలు లంచం డిమాండ్ చేశాడు. దీంతో ఏసీబీని ఆశ్రయించాడు బాధితుడు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు రూ. 20 వేలు లంచం తీసుకుంటు-oడగా వెంకన్నను రెడ్ హ్యాండెడ్ గా పట్టు-కున్నారు. వెంకన్నను అదుపులోకి తీసుకున్న అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నల్గొండ రేంజ్ ఏసీబీ డీఎస్పీ జగదీష్ చంద్ర ఆధ్వర్యంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసులో సోదాలు నిర్వహించారు అధికారులు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఆగస్టు 20: మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు బుధవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.రాజీవ్ గాంధీ దేశంలో సాంకేతిక విప్లవ నిర్మాత అని,ఐటీ రంగ వృద్ధికి బాటలు వేశారని కొనియాడారు. దేశానికి సుస్థిర పాలన అందించి ఆదర్శంగా నిలిచాడని తెలిపారు.గ్రామీణ అభివృద్ధి, విద్య, ఆరోగ్య రంగాల్లో ఆయన అమలు చేసిన పథకాలు దేశానికే మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించిన రాజీవ్ గాంధీ గ్రామపంచాయతీ వ్యవస్థను బలపరిచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి,కంచర్ల వెంకట చారి,యూత్ పట్టణ అధ్యక్షుడు బసనబోయిన మహేష్ యాదవ్,నాయకులు జలకం శ్రీనివాస్, సొంటి రెడ్డి భాస్కర్ రెడ్డి,కల్లూరి కుశాల్, ముద్దసాని సురేష్, జంజీరాల మనోహర్, జలీల్, వెలుగు మహేశ్వరి, పంజా కల్పన,బిజ్జాల అనిల్, జలగం వెంకన్న,యశోద, మహంకాల దుర్గేష్, జాటోత్ రమేష్ నాయక్, నడిగడ్డ మధు, నడిగడ్డ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత తీర్చి రైతులను ఆదుకోండి

● అన్నదాతను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం ● యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం ● బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా
● జిల్లా నాయకులు బండి రమేష్



తొలి అక్షరం/నరసింహుల పేట ఆగస్టు 20: ఆరుగాలం కష్టపడి పండించి ప్రపంచ దేశాలకు అన్నం పెట్టే అన్నదాతకు యూరియా కొరత లేకుండా ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ సెంటర్లో రైతులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు అనంతరం టిఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ మండల యూత్ అధ్యక్షులు బండి రమేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతులకు యూరియా కొరత ఏర్పడినప్పటికీ ప్రభుత్వం చోద్యం చూస్తుందని అన్నారు. వరి నాట్లు చివరి దశకు రావడంతో ఇప్పుడు యూరియా వరి పొలానికి అవసరం అని రైతులు అంటున్నారని ఆయన తెలిపారు. రైతులకు యూరియా వెంటనే అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేకుండా, వ్యవసాయ శాఖ మంత్రి సోద్యం చూస్తున్నారని అన్నారు. పత్తి, మొక్కజొన్న, వరి, ఇతర పంటలకు యూరియా అవసరమని ఆయన అన్నారు. యూరియా దొరకక రైతులు నాన్న ఇబ్బందులు పడుతున్నారని రైతులు పనులు వదులుకొని గ్రోమోర్ ఆగ్రోస్ ఫెర్టిలైజర్ షాపుల ముందు క్యూలైన్లో ఉండి ఒకటి రెండు బస్తాల కోసం ఉండాల్సి వస్తుందని ఇప్పటికైనా రైతుల బాధలు అర్థం చేసుకొని వెన్ను వెంటనే రాష్ట్రానికి కావలసిన యూరియా తెప్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.మండల కేంద్రంతో పాటు పలు ఫర్టిలైజర్స్ షాపులలో బ్లాక్ లో యూరియా 350 రూపాయలు అమ్ముతున్నారని రైతుల ఆవేదన మండల కేంద్రానికి సరిపడా యూరియా అందించి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో మాజీ దేవస్థానం చైర్మన్ బొల్లంరమేష్. ప్రధాన కార్యదర్శి సుధీర్ రెడ్డి. మాజీ ఉప సర్పంచ్ కర్ల నాగన్న. మాజీ వైస్ ఎంపీపీ దేవేందర్. గ్రామ పార్టీ అధ్యక్షులు కొండబత్తిని జగదీశ్వర్. నాగరాజు .వీరస్వామి. రవీందర్ రెడ్డి మధుసూదన్ రెడ్డి. పటేల్ రామన్న. బాలు లకు పతి.తో పాటు బీఆర్ఎస్ సర్పంచులు ఎంపీటీసీలు వార్డు సభ్యులు కార్యకర్తలు తోపాటు మండల ప్రజలు రైతులు 1500 మంది ధర్నాలో పాల్గొన్నారు

# ముస్లిం మైనారిటీలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు ఇంత చిన్నచూపు

**మైనార్టీ ప్రజలను పట్టించుకోని రేవంత్ సర్కార్**

**తెలంగాణ జాగృతి ముస్లిం మైనార్టీ విభాగం రాష్ట్ర కన్వీనర్ ఎండి ముస్తఫా**




తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 20: హైదరాబాద్ తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ జాగృతి ముస్లిం మైనార్టీ రాష్ట్ర కన్వీనర్ ఎండి ముస్తఫా మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్ లో విద్యార్థులకు సరైన భోజన వసతి లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా విద్యా బోధన కూడా సరిగ్గా నిర్వహించడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలకు నిధులు కేటాయించాలని కోరుతున్నాం. అదేవిధంగా మైనార్టీలకు గత ప్రభుత్వాలు దూరవిద్య కొరకై స్కాలర్ షిప్ మంజూరు చేయడం జరిగింది. కానీ ఇప్పటి ప్రభుత్వం ఇప్పటివరకు ఇటువంటి స్కాలర్షిప్ లోను మంజూరు చేయడం లేదు వెంటనే ముస్లిం మైనార్టీ విద్యార్థులకు స్కాలర్షిప్ లోను విడుదల చేయాలి. అదేవిధంగా ఇమామ్లకు జీతభత్యాలు పెంచి చెల్లిస్తామని ఎన్నికల హామీల్లో హామీ ఇచ్చినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఆ హామీలను పట్టించుకోవడం లేదు కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వచ్చే మిలాద్ ఉన్ నబి పండుగలోపు పెండింగ్ లో ఉన్న పెంచిన జీతభత్యాలను చెల్లించాలని తెలంగాణ జాగృతి ముస్లిం మైనార్టీ శాఖ తరపున డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఇబ్రహీం, సలీం, అబ్దుల్, రెహమాన్, బాలాజీ ఉదయ్, పాండు నాయక్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్ మున్సిపాలిటీ 4వార్డు రాజీవ్ నగర్‌లో ఉప్పల మైసమ్మ తల్లి దేవాలయం ప్రారంభోత్సవం

● ముఖ్యఅతిథిగా 4వార్డు మాజీ కౌన్సిలర్ యమున జంపన్న పేర్ల



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి ( సాంబ పస్తం) ఆగస్టు 20: తొర్రూర్ మున్సిపల్ పరిధిలోని 4 వార్డు రాజీవ్ నగర్ లో ఉప్పల మైసమ్మ తల్లి దేవాలయ విగ్రహ ప్రతిష్టాత్మక మహోత్సవం ఘనంగా ప్రారంభించబడింది. ఈ ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో 4 వార్డు మాజీ కౌన్సిలర్ యమున జంపన్న పేర్ల పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యమున జంపన్న పేర్ల మాట్లాడుతూ, "ఉప్పల మైసమ్మ తల్లి ప్రజల విశ్వాసానికి, రక్షణకు ప్రతీక. ప్రజలను కాపాడాలని మనస్ఫూర్తిగా మొక్కుకున్నాము. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యంతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించాము," అని అన్నారు. ఈ ఆలయ నిర్మాణం కోసం తన వంతు సహాయం చేసినందుకు పగటి వేష కళాకారుల కుల పెద్దమనిషి సిరివాటి గంగాధర్ మరియు ముఖ్య నాయకులు మాజీ కౌన్సిలర్ యమున జంపన్న ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పత్రి సత్యం, కందుకూరి చిన్న సైదులు, పెద్ద సైదులు,పెద్ద గంగయ్య, సిరివాటి సాయిరాం, పత్రి మహేష్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాల ఏర్పాటు సమాచారం పోలీస్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి

● తొర్రూర్ ఎస్సై ఉపేందర్



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఆగస్టు 20: వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా,జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక మండపాల నిర్వాహకులు, పోలీస్ పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా విగ్రహాల ఏర్పాటు కు సంబంధించిన పూర్తి సమాచారం తెలియజేయాలని తొర్రూర్ ఎస్సై ఉపేందర్ తెలిపారు. https://policeportal.tspolice.gov.in/index.htm ఆన్లైన్ లింక్ ను క్లిక్ చేసి అందులో దరఖాస్తు దారుని వివరాలు,విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం,ఏ ఏరియా పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది.విగ్రహం ఎత్తు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం ఎత్తు,కమిటీ సభ్యుల పేర్లు వారి ఫోన్ నెంబర్లు,విగ్రహం ప్రతిష్టించే రోజు,నిమజ్జనం చేసే తేదీ సమయం,ప్రదేశం,ఆ ప్రదేశానికి ఏ వాహనంలో చేరుకుంటారు.అన్ని వివరాలు మండప నిర్వహకులు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు,వాలంటీర్ల వివరాలు,ఫోన్ నెంబర్లు చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా వివరాల నమోదుకి సంబంధించి ఏవైనా సందేహాలుంటే పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణకు ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి విగ్రహాల ప్రతిష్టాపనకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.ఎలాంటి అత్యవసర సమయంలోనైనా పోలీస్ యంత్రాంగం 24 గంటలు అందుబాటులో అప్రమత్తంగా ఉంటుందని,శాంతి భద్రతలకు సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్న వెంటనే డయల్ 100 డయల్ 112 ను సంప్రదించాలని తెలియజేశారు.మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు నిర్వహించే వారు సామరస్యపూర్వక వాతావరణంలో ,శాంతియుతంగా ఉత్సవాల నిర్వహణకు పోలీస్ శాఖ కి సహకరించాలని కోరారు. ఇంతకు మునుపు వినాయక మండపం ఏర్పాటు చేసినటువంటి,ఎలాంటి వివాదాస్పదం కాని ప్రదేశంలో మాత్రమే మండపాన్ని ఏర్పాటు చేసుకోవాలని, విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,స్త్రీలకు చిన్నపిల్లలకు ప్రత్యేకమైన క్యూలైన్లు నిర్వహించి వారిని గౌరవించాలని,వినాయక మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మండపాల నిర్వహకులకు ఎస్సై ఉపేందర్ సూచించారు.

# ప్రతి ఒక్క ముదిరాజును చైతన్యవంతం చేయాలి

● తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ముఖ్య నాయకుల సమావేశం
● సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నీలం మధు ముదిరాజ్
● ముదిరాజులతోపాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలను కలుపుకొని త్వరలో జేఏసీ ఏర్పాటు చేస్తాం... నీలం మధు



తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 20: తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర ముఖ్య నాయకులు సమావేశం పటాన్చెరువులో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ కాంటెస్టెడ్ ఎంపీ నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి సభ విజయవంతం అయినందుకు రాష్ట్ర ముఖ్య నాయకులు సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. గ్రామస్థాయి ప్రతి ఒక్కరిని చైతన్యం చేయాలని జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ మరియు డి గ్రూప్ నుంచి ఏ గ్రూప్ కి చేర్చాలని ఎంతోమంది ఎదురుచూస్తున్న ఈ విషయాన్ని త్వరలో సీఎం దృష్టికి తీసుకు వెళ్తానని ముదిరాజులతోపాటు ఎస్సీ ఎస్టీ బీసీలు కులాలను కలుపుకొని త్వరలో జేఏసీ ఏర్పాటు చేస్తామని బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అందరూ ఒకటయ్యే సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో 33 జిల్లాల అధ్యక్షులు మరియు బీసీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి అధికార ప్రతినిధి శ్రీధర్ వర్మ మాట్లాడుతూ ఆర్థిక సామాజిక విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో మన అందరిని ఒక ఓటు బ్యాంకు గాని చూస్తున్నారని, ప్రతి ఒక్కరూ చైతన్యం కావాల్సిన సమయం ఆసన్నమైనది మన హక్కులు మనం సాధించుకోవాలి తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఆధ్వర్యంలో గ్రామస్థాయి నుండి నియోజకవర్గస్థాయి, జిల్లాలో కమిటీలు వేయాలని త్వరలో అన్ని కులా సంఘాలతో మాట్లాడి బడుగు బలహీన వర్గాలకు ఉపయోగపడే విధంగా ఒక జేఏసీ కమిటీ వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నార బోయిన శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు సుంకరబోయిన మహేష్ మరియు తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి , వర్కింగ్ ప్రెసిడెంట్ కాసబోయిన శేఖర్ ముదిరాజ్, మాట్లాడుతూ ఐక్యమత్యంతో ముందుకు వెళ్లిన రోజే విజయం సాధిస్తామని ప్రతి ఒక్కరి సలహా తీసుకొని రాబోయే కాలంలో అత్యధిక జనాభా ఉన్న జాక్, కమిటీ ద్వారా సరైన అభ్యర్థులను , కాన్సెన్సీలో పోటీ చేయాలని అన్నారు, నాయకులు రంజిత్ శేర్లింగంపల్లి రవికుమార్ దేవేందర్ బిసి నాయకులు బంగారు మల్లేష్ కరుణాకర్, రాగుల రాజు జోగాని రవి, నిమ్మకాయల గణేష్ దేవరాజ్ ,జన వెల్లి శ్రీనివాస్, స్వామి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి మహాకుంభ ప్రోక్షణ కార్యక్రమం

**ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**టిటిడి బోర్డు సభ్యులు నర్సిరెడ్డితో కలిసి పూజలు**



తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 20: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ జానంపేటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మహా కుంభ ప్రోక్షణ మరియు పవిత్ర మహోత్సవాలలో భాగంగా జరుగుతున్న మహా కుంభ ప్రోక్షణ పూజకార్యక్రమాలలో పాల్గొని వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మహోత్సవాలలో టిటిడి బోర్డు మెంబర్ నర్సి రెడ్డి,అందే బాబయ్య,వంకాయల నారాయణ రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ కానుగ అనంతయ్య చింటూ ప్రతాపరెడ్డి, వెంకటరామిరెడ్డి, పలువురు నాయకులు ఒగ్గు కిషోర్,జయంత్ రెడ్డి,పాతూరి వెంకట రావు,సాయి ఈశ్వర్,నందిగామ శ్రీనివాస్,భాస్కర్ గౌడ్,మోహన్ రెడ్డి,దినేష్ సాగర్, పాండు, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం మండల గౌడ సంఘం అధ్యక్షుడిగా రడం వెంకన్న గౌడ్...



తొలి అక్షరం/కేసముద్రం ఆగస్టు 20: కేసముద్రం మండల గౌడ సంఘం నూతన కమిటీ నీ బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది,అధ్యక్షులుగా రడం వెంకన్న (మాజీ సర్పంచ్), ప్రధాన కార్యదర్శిగా బండారు విజేందర్ కోశాధికారిగా చీకటి వెంకటరమణ ఉపాధ్యక్షులుగా పెద్దగాని రాము మాచర్ల నవీన్ లను ఎన్నుకున్నట్లు ఈ కార్యక్రమ నిర్వాహకులు మోడం రవీందర్ గౌడ్,గౌడ సంఘం నిర్వాహక కమిటీ పత్రిక ప్రకటనలో తెలిపారు , ఈ కార్యక్రమంలో చిర్ర యకాంతం గౌడ్ , బండారు దయాకర్ గౌడ్ కన్నయ్య గౌడ్, చిలువేరు సమ్మయ్య గౌడ్, బొగ్గుల నాగయ్య గౌడ్,శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నివాళులర్పించిన టిపిసిసి జనరల్ సెక్రటరీ పల్లె శ్రీనివాస్ గౌడ్




తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 20: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గానికి చెందిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్ బుధవారం రోజున మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా గాంధీ భవన్లో ఘనంగా నివాళులు అర్పించినారు.

# పిహెచ్డీ పట్టా తీసుకున్న ఋషిపాక గణేష్‌కి అభినందనల వెల్లువా



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 20: డాక్టర్ ఋషిపాక గణేష్ కి (పిహెచ్డీ )పట్టా తీసుకున్న ముషిపట్ల గ్రామస్తుడు మంగళవారం రోజు ఉస్మానియా యూనివర్సిటీ లో 84వ కాన్వొకేషన్ జరిగింది. ప్రతిష్టాత్మమైన ఉస్మానియా యూనివర్సిటీ 84వ కాన్వొకేషన్ సందర్భంగా ఠాగూర్ ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్వర్మ మరియు ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణ చేతుల మీదుగా పిహెచ్డీ పట్టా తీసుకున్న డాక్టర్ ఋషిపాక గణేష్ కి హృదయపూర్వక అభినందనలు తెలిపిన మిత్రులు,గ్రామస్తులు.

# రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 20: స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా బుధవారం రోజున హైదరాబాద్ సోమజిగూడలో రాజీవ్ గాంధీ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.

# రోడ్ల దుస్థితికి ఆటో డ్రైవర్ నిరాహార దీక్ష...

## - గర్భిణీ స్త్రీలు ఆపరేషన్ చేసుకున్న వారి ప్రయాణం వేదనకరం,,




**తొలి అక్షరం/కేసముద్రం ఆగస్టు 20:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని చైతన్య నగర్ కాలని కి చెందిన వల్లందాస్ సతీష్ గత కొన్ని సంవత్సరాలుగా ఆటో తోలుతూ జీవనం సాగిస్తుండగా, స్థానిక రోడ్లు అంబేద్కర్ సెంటర్ నుండి విలేజి దర్గా వరకు గుంతలతో ఇబ్బందిగా ఉండటంతో తన ఆటోలో వచ్చే గర్భిణి స్త్రీలు ఆపరేషన్ చేసుకున్నారు వృద్ధులు నాన్న ఇబ్బంది పడుతున్నారని ఆవేదనకు గురైన సతీష్ రోడ్లు వెంటనే మరమ్మత్తులు చేయాలని, గుంతలు అన్నిటినీ పూరిపించాలని,ఒకరోజు నిరాహార దీక్ష చేస్తూ, కలెక్టర్ కి విన్నవించు కున్నాడు వివిధ సంఘాల వారు మహిళలు వృద్ధులు వాహనదారులు కూడా సతీష్ చేసిన పని అభినందించారు,,,,

# చదరంగా క్రీడాకారులకు ప్రోత్సహం



**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 20:** క్రీడాకారులకు ప్రోత్సహం నా వంతుగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..బుధవారం స్టేడియంలో సుమారు రూ. 2కోట్ల 75లక్షల వ్యయంతో చేపట్టనున్న కార్యక్రమాన్ని శంకుస్థాపన చేశారు.ఇందులో భాగంగా చెస్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ,,,జర్నలిస్ట్ జగన్ నిర్వహిస్తున్న చెస్ అకాడమీ ద్వారా విద్యార్థులకు,ఆసక్తి ఉన్న యువకులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు.చెస్ అకాడమీకి నా వంతు కృషి ఉంటుందన్నారు.ప్రతిభగల క్రీడాకారులను గుర్తించాలని కోరారు.ఎమ్మెల్యే కు జగన్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# ఆలేరు గోదుమకుంట చెరువుని వినాయక చవితి నేపద్యంలో పరిశీలించిన డిసిపి ఆకాంక్ష్ యాదవ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 20:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం బుధవారం రోజున ఆలేరు గోదుమకుంట చెరువుని వినాయక చవితి మరియు బతుకమ్మ పండుగల నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా డిసిపి ఆకాంక్ష్ యాదవ్ ఐపీఎస్ మరియు యాదాద్రి డివిజన్ ఎసీపీ శ్రీనివాస్ నాయిడు , ఆలేరు పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసర్, ఆలేరు మున్సిపల్ కమిషనర్ పాల్గొని పరిశీలించారు.

# ఫలించిన కాంగ్రెసు పోరాటం దిగొచ్చిన మోడీ సర్కారు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 20:** ఫలించి న కాంగ్రెస్ పోరాటం దిగొచ్చిన మోడీ సర్కారు. తెలంగాణకు తక్షణమే 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా పంపనున్న కేంద్రం. పార్లమెంటు సాక్షిగా యూరియా కొరతపై పోరాడిన కాంగ్రెస్ పోరాటంలో పాల్గొన్న కాంగ్రెస్ బోనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ పోరాటంతో తెలంగాణకు వెంటనే యూరియా పంపిస్తున్న కేంద్రం.

# సీపీఎస్ అంతం.. పీఆర్టీయు టీఎస్ పంతం...

## • గోడపత్రికల ఆవిష్కరణ..



**తొలి అక్షరం/కేసముద్రం ఆగస్టు 20:** సీపీఎస్ అంతం... పీఆర్టీయు టీఎస్ పంతం అని పీఆర్టీయు టీఎస్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గోపాల శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శి బీరం జనార్ధన్ రెడ్డి అన్నారు. సెప్టెంబర్ 1వ,తేదీన పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ పీఆర్టీయు టీఎస్ కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మహాత్మా గాంధీ సెంటర్ లో గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గోపాల శ్రీధర్, బీరం జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. బహిరంగ సభకు సీపీఎస్ ఉపాధ్యాయులు సీపీఎస్ అంతం పీఆర్టీయు టీఎస్ పంతం నినాదంతో భారీ సంఖ్యలో కదిలి రావాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా ఓపిఎస్ అందరు ఉపాధ్యాయులకు వర్తించే విధంగా తక్షణమే జీవో తీసుకువచ్చి అమలు చేయాలని శాంతి యుతంగా పీఆర్టీయు నిర్వహించే ఈ మహా ధర్నాలో ఉపాధ్యాయు లందరూ పాల్గొని విజయవంతం చేయాలని కేసముద్రం మండల శాఖ పిలుపునిచ్చింది ఈ కార్యక్రమంలో హరినాథ్ ,సురేష్ నాయుడు ,కోటేశ్వర్, శ్రీనివాస్, నరసింహారెడ్డి , సత్యనారాయణ, మురళి రాజు,నాగరాజు, ఉపేందర్,పద్మశ్రీ ,జ్యోతి, కృష్ణవేణి ,మాధవి లత , మహాలక్ష్మి, స్వరూప , శోభ,సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలు



**తొలి అక్షరం/కాజీపేట ఆగస్టు 20:** కాజీపేటలోని 47 వ డివిజన్ అధ్యక్షుడు షేక్ అస్గర్ ఆధ్వర్యంలో డీజిల్ కాలనీ చివరస్తాలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేశారు. అనంతరం డివిజన్ నాయకులు మాట్లాడుతూ.. సమాచార విప్లవానికి అధ్యక్షులు రాజీవ్ గాంధీ భారత దేశంలో ఐటీ రంగానికి పునాదులు వేశారని అన్నారు. ప్రధానిగా ఉన్న కొన్ని నెలల్లోనే ఎన్నో సవరణలు చేసిన గొప్ప మహనీయుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఇప్ప శ్రీకాంత్, మైసారపు సిరియల్ లారెన్స్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసునూరి మనోహర్,దొంగల కుమార్ యాదవ్,బిలాల్,తమ్మిడి మధు,దువ్వ రాజులు, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ కొమురవెల్లి రమేష్,కాళేశ్వరం వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్య మంత్రి సహాయం నిది చెక్కు అందచేసిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి

## • నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి.



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 20:** నెక్కొండ పట్టణ వాస్తవ్యులు మహ్మద్ హాలిమ వైఫ్ ఆఫ్ జాఫర్ కి నర్సంపేట నియోజకవర్గశాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి వారి సహకారం తో ముఖ్య మంత్రి సహాయం కింద 60000 వేల రూపాయలచెక్కు అందచేసిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు ఆవుల శ్రీనివాస్,లావుద్యా తిరుమల్, పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్, మహ్మద్అన్వర్,మహమ్మద్ ఆఫ్జల్,అప్పల్ రావుపేట మాజీ ఉపసర్పంచ్ ఊడ్గుల అశోక్, తదితరులు పాల్గొన్నారు

# బుషిపాక గణేష్‌కు ఓయూ డాక్టరేట్ పట్టా



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 20:** బుషిపాక గణేష్ కు ఓయూ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. వారు ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం వాణిజ్యశాస్త్రం డిపార్ట్ మెంట్ లో కృష్ణ చైతన్య పర్యవేక్షణలో తెలంగాణలో దళితుల యొక్క సామాజిక, ఆర్థిక జీవన విధానం, స్వయం ఉపాధి ద్వారా అభివృద్ధి చెందాలని దళితులకు దళిత బంధు పథకం ఎలా ఉపయోగపడింది అనే అంశం మీద పిహెచ్డీ పూర్తి చేసిన సందర్భంగా బుషిపాక గణేశ్ కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బుషిపాక గణేష్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతం ముషిపట్ల గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించి తెలంగాణ ఉద్యమంలో స్వయంగా పాల్గొనడం జరిగింది. మరియు సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో కీలకంగా పని చేసి వర్గీకరణ సాధించే వరకు పని చేయడం జరిగింది. ప్రస్తుతం కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీలో పని చేస్తున్నానని మా తల్లీతండ్రులు బుషిపాక యాదగిరి, ఎల్లమ్మ కూలి పనులు చేసుకుంటూ నా యొక్క ఉన్నత చదువుల కోసం వారు పడ్డ శ్రమ జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేనని వారికి జీవితాంతం రుణపడి ఉంటానని తెలియజేశారు మరియు నా పిహెచ్డీ పూర్తి అయ్యే వరకు సహకారము అందించిన నా జీవిత భాగస్వామి బుషిపాక అనితకి మరియు అధ్యాపక బృందానికి, రిటైర్డ్ ప్రొఫెసర్స్ కు మరియు నా తోటి స్కాలర్స్, మిత్రులకు ,శ్రేయోభిలాషులకు మరియు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.

# నల్లమాస శంకరయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 20:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం చిన్న కందుకూరు గ్రామానికి చెందిన గీత కార్మికుడు నల్లమాస శంకరయ్య గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుండి మోకుజారి కిందపడి మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్.వీరివెంటా బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ మధులతకు శ్రద్ధాంజలి ఘటించిన పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ హరీష్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 20:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బంజరు పల్లి గ్రామానికి చెందిన ఆశా వర్కర్ తడుగుల మధులత, మృతి చెందగా మృతదేహంపై పూలమాల వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి, అంతిమయాత్రలో పాల్గొన్న పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, లావుడియా తిరుమల్ చౌహన్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, బంజరపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్ర రాజు,సీనియర్ నాయకులు జనగం వెంకన్న ,సాంబరాజు,సతీష్ అప్ప స్వామి, పొన్నాల స్వామి, భూక్య తిరుణల్,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 20:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, ఓబిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు ఆవుల శ్రీనివాస్,లావుడియా తిరుమల్,మదాటి శ్రీనివాస్,మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను,కర్ర చెన్న రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షు లు సముద్రాల కనకయ్య, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మిర బోయిన రమేష్,కొత్తపల్లి రత్నం, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు ఇదంపాక ప్రకాశం, మైనార్టీ నాయకులు షేక్ షబ్బీర్ ఈదునూరి దిలీప్ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్ బొడ్డుపల్లి యాదగిరి భాను భీమన్న బొల్లబోయిన సురేష్ కదురు సాంబయ్య ఎండి అఫ్జల్ తాళ్ల పెల్లి భాస్కర్ ఇటికాల సంజీవ గట్ల వరుణ్ రావుల రాజు బానోత్ చిన్న చిన్నూరి కార్తీక్ కొంగర దినేష్ పాల్గొన్నారు.

# అనారోగ్యంలో హాస్పిటల్లో ఉన్న బాలుడిని పరామర్శించిన పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 20:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన బోడ ప్రవీణ్ కుమారుడు అనారోగ్యం తో నర్సంపేట పట్టణం లోని క్రెడిల్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న పత్తిపాక గ్రామ నివాసి నెక్కొండ మండల యూత్ ప్రధాన కార్యదర్శి బోడ ప్రవీణ్ కుమార్ కుమారుడిని పరామర్శించి 5000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిన పి సి సి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ , మండల వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఆవుల శ్రీనివాస్ , లావుద్య తిరుమల్ చౌహాన్ , మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నారి మహిళా ఆరోగ్య సంకల్పం ప్రియదర్శిని ఉడాన్ సానిటరీ నాప్కిన్స్ పంపిణీ కార్యక్రమం నీలం పద్మ

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 20:** ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అలకలాంబ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావుల ఆదేశాల మేరకు భారతరత్న మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి బుధవారం రోజు సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు జడ్పీ గర్ల్స్ హైస్కూల్లో జయంతి ఉత్సవాలు మరియు బాలికలకు నారి మహిళా ఆరోగ్య సంకల్పం ప్రియదర్శిని ఉడాన్ (సానిటరీ నాప్కిన్స్)యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకట్ స్వామి ఆధ్వర్యంలో బాలికలు అందరికీ నాప్కిన్స్ పంపిణీ చేయడం జరిగింది. బాలికలను ఉద్దేశించి నీలం పద్మ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం బాలికల రక్షణ దృష్ట్యా మహిళా కాంగ్రెస్ ఉచితంగా శానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం మహిళలు పిల్లలు సురక్షితంగా ఉండటం క్యాన్సర్ మరియు రిప్రొడక్టివ్ సమస్యలను నివారించడం అని తెలిపారు.పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా గ్రామస్థాయి పాలనలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించారని ఆయన స్ఫూర్తితో యువత ముందుకు వెళ్లాలని నీలం పద్మ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గర్ల్స్ హై స్కూల్ హెడ్మాస్టర్ లక్ష్మి ,హై స్కూల్ హెడ్మాస్టర్ దాసరి మంజుల ,స్టేట్ సెక్రటరీ పడమటి పావని, జిల్లా జనరల్ సెక్రెటరీ కవిత, వనజ రెడ్డి, సిద్ధి లక్ష్మి, మాధవి ,ఝాన్సీ, నవనీత, నాగలక్ష్మి, పాము అనిత, భానుమతి,రేణుక,సరోజనమ్మ, సంధ్య, స్వరూప, మొదలగువారు పాల్గొన్నారు.



## మండల మహిళ సమాఖ్య మహాజన సభ-జనరల్ బాడీ సమావేశం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 20:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం బుధవారం రోజున మండల మహిళ సమాఖ్య మహాజన సభ - జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గత సంవత్సరం మండల సమాఖ్య సాధించిన ప్రగతి మరియు భవిష్యత్ లో చేపట్టబోయే కార్యక్రమాల గూర్చి చర్చించడం జరిగింది. సెర్ప్ అమలు చేస్తున్న అన్ని అజెండా అంశాలపై చర్చించడం జరిగింది. నూతన సంఘాల ఏర్పాటు, దివ్యాంగుల సంఘాల ఏర్పాటు, వయో వృద్ధుల సంఘాల ఏర్పాటు, కిషోర బాలికల సంఘాల ఏర్పాటుపై చర్చించడం జరిగింది.అనంతరం మండల సమాఖ్య నెలవారీ సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో ప్రత్యేక అతిథులుగా అడిషనల్ డిఆర్డీఓ జంగారెడ్డి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కందుకూరి రేణుక,జిల్లా సమాఖ్య కార్యదర్శి రచ్చ పల్లవి ,డిపీఎం ఐబీ ప్రభాకర్, డిపీఎం నాన్ ఫామ్ బాలరాజు, ఎస్ ఎన్ ఆర్ఎం రామకృష్ణ, మండల సమాఖ్య ఏపీఎం జి నర్సింహ్మా, మండల సమాఖ్య కార్యదర్శి మాధవి, కోశాధికారి కవిత, సీసీ లు వెంకన్న, భాస్కర్, ఎస్ఎన్ అసిస్టెంట్ మేనేజర్ సంధ్య,మండల సమాఖ్య స్టాఫ్ చంద్ర స్వామి, మానస,గ్రామ సంఘాల ఓబి లు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నివాళులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 20:** భారతదేశ మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు,పీఏసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, డైరెక్టర్లు నోముల వెంకట్ రెడ్డి, ఎగిరి యాదగిరి, తాజా మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, నాయకులు తండ శ్రీశైలం, కట్టేకోల హనుమంతు, పంజాల నర్సయ్య, గుండెగాని ఐలయ్య, నాగం లక్ష్మారెడ్డి, దేవరకొండ శ్రీను, ఎద్దు వెంకన్న, రంగ స్వామి, బొంత అంజయ్య, దొంతరబోయిన భాస్కర్, దిగోజు శ్రీను, వెలమకన్నె స్వామి, కొంగరి పరుషరాములు, బద్దుల వెంకన్న, బూడిద శేఖర్, రంగ పరుషరాములు, బొడ శ్రీను, ఎలగందుల మహేష్, చిత్తర్ల అనిల్, గుండెగాని కిరణ్, తొండల అనిల్, దిగోజు సురేంద్ర చారి, రాచమల్ల ప్రసాద్, మనోహర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## బొల్లు సాయిలు కుటుంబ సభ్యులకు రూ "5000/- ఆర్థిక సాయం అందజేసిన కళ్యాణ్ చక్రవర్తి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 20:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల కేంద్రంలోని అన్నెపువాడకు చెందిన నిరుపేద బొల్లు సాయిలు అనారోగ్యంతో బాధపడుతూ రెండు రోజుల క్రితం మృతి చెందాడు.కుటుంబ పెద్ద దిక్కు కోల్పోయిన సాయిలు కుటుంబ సభ్యులను బుధవారం రోజు మోత్కూరు మున్సిపల్ 10 వ వార్డు మాజీ కౌన్సిలర్ బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి పరామర్శించి రూ"5000/- రూపాయలను అందజేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, భవిష్యత్తులో సాయిలు పిల్లల చదువులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోమటి మత్స్యగిరి, షేక్ హనీఫ్, కోమటి జనార్ధన్, షేక్ బాబార్, సాయిని మంగా, మహమ్మద్ ఇమ్రాన్, జంగా సోమరాజు, తెల్కపల్లి రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాటకు బహువచనం ప్రజానాట్యమండలి

### సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ

### రామన్నపేటలో ఘనంగా ప్రజానాట్యమండలి వీధినాటకోత్సవాలు



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 20:** ప్రజా పాటకు బహువచనం ప్రజానాట్యమండలి అని సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ అన్నారు. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో రామన్నపేట మండల కేంద్రంలో జానపద వీధి నాటకోత్సవాలకు గ్రామీణ వృత్తి కళాకారులు వందలాది మంది హాజరై స్థానిక ఎంఆర్ఓ కార్యాలయం నుండి ర్యాలీగా రావడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన జానపద కళాకారుల భారీ ప్రదర్శనను ప్రజానాట్యమండలి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో జరిగిన వీధినాటక ఉత్సవాల సభలో మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నుండి నేటి ప్రజా పోరాటాల వరకు ప్రజానాట్యమండలిది వన్నెతెగ్గని పాత్ర అని అన్నారు. జానపద రూపాలు అంతరించిపోతున్న ఈ తరుణంలో సబ్బండ కళారూపాల ప్రదర్శన నిర్వహించడం అభినందనీయమని ప్రజా కళలకు చావులేదని, భూ ప్రపంచం ఉన్నంతవరకు, ప్రజా పోరాటాలు ఉన్నంతవరకు పాటకు ప్రాణం ఉంటుందని అన్నారు. రామన్నపేట మండల ప్రాంతంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు సుద్దాల హనుమంతు నడయాడారని వారి యాదిలో కళా ప్రదర్శన నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా కోఆర్డినేటర్, ప్రజా గాయని వేముల పుష్ప, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, మాజీ నాయకులు ఎండీ జహంగీర్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివకుమార్,ఈర్లపల్లి ముత్యాలు, దేశపాక రవి, ఆహ్వాన సంఘం అధ్యక్షుడు కూరెళ్ళ నరసింహాచారి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేల్పుల వెంకన్న, మండల అధ్యక్ష కార్యదర్శులు మేడి పృథ్వి, గంటపాక శ్రీకృష్ణ, కందుల హనుమంతు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, ప్రజానాట్యమండలి మండల నాయకులు పాల్గొన్నారు




## విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 20:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం కొరటికల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎల్ ఎస్ ఫౌండేషన్ లగ్గాల సత్తమ్మ సోమయ్య, శోభ పురుషోత్తం ఆధ్వర్యంలో బుధవారం 52 మంది విద్యార్థిని విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు.దాతలు లగ్గాల శోభ పురుషోత్తం మాట్లాడుతూ విద్యార్థి, విద్యార్థినులకు క్రీడా దుస్తులు అందజేయడమే కాకుండా పాఠశాలకు కావాల్సిన సౌకర్యాల కల్పనలో తమ సహాయ సహకారాలు అందజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా దాతలను గ్రామ యువకులు, పాఠశాల సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెండం పురుషోత్తం, గౌడ సంఘం అధ్యక్షులు రాగటి యాదగిరి, ఉపాధ్యాయులు చిన్నం స్వామి, రవి కుమార్,శ్రీనివాసా చారి, అనురాధ,వెంకటేష్, ఎల్ ఎస్ఫౌండేషన్ సభ్యులు లగ్గాల నరహరి,యువకులు కోల సోమేష్, గాడిపల్లి ఉదయ్ కుమార్,రాగటి స్వామి, జోగు లక్ష్మణ్,రాగటి పరుషారాములు, నరేష్,విఘ్నేష్,నరేష్, మధు,సాయి,శేషు,గ్రామస్థులు లక్ష్మణ్,అశోక్, వీరస్వామి,స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప సంస్కరణవాది రాజీవ్: షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 20:** ప్రధానిగా రాజీవ్ దేశంలో అనేక విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారనీ షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి నివాళీ వేడుకలు షాద్ నగర్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ... ప్రధానిగా రాజీవ్ దేశంలో అనేక విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. ఐటీ, టెలికాం రంగాల పురోగతికి ఎనలేని కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ గారు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన కుటుంబం మొత్తం దేశానికి, దేశ ప్రజల సేవలకే అంకితమైందన్నారు. ప్రధానిగా రాజీవ్‌గాంధీ అనేక సంస్కరణలు తెచ్చి దేశాన్ని అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, నేతలు అగ్గనూర్ బస్వం, చెంది తిరుపతి రెడ్డి, ఇబ్రహీం, రఘు నాయక్,శ్రీనివాస్ యాదవ్, అందె మోహన్ ముదిరాజ్,బాబా అలీ ,బాలరాజు గౌడ్, శ్రీకాంత్ రెడ్డి,శ్రీను నాయక్,సురేష్ రెడ్డి, వీరశం, నీరటి వాసు, జగదీశ్, సీతారాం,శ్రీనివాస్, ముబారక్ అలీ ఖాన్, ఖదీర్, బచ్చలి నరేష్, తుపాకుల శేఖర్, శేఖర్,మసూద్ ఖాన్,షఫీద్దీన్, సాయి కిరణ్, రాజేష్ గౌడ్,, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జహంగీర్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో,ఆగస్ట్ 20:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు ఎస్ కే జహంగీర్ చిన్నేరు వాగు నీటిలో ప్రమాదవశాత్తు పడి మరణించారు . మృతి చెందిన జహంగీర్ పార్థివ దేహాన్ని మాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు .మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు . ఈ మండల పార్టీ అధ్యక్షులు పాండు, మాజీ జడ్పీటీసీ మల్లయ్య, మాజీ ఎంపీపీ రమేష్, మండల ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్ గౌడ్, జిల్లా నాయకులు డా. ర్యాకల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సురేష్, మాజీ వార్డు సభ్యులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు బి ఆర్ ఎస్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## బోడుప్పల్‌లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

### రాజీవ్ గాంధీ స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పని చేయాలి

### జయంతి వేడుకలో తోటకూర వజ్రేష్ యాదవ్




**తొలి అక్షరం/మేడ్చల్ మల్కాజ్గిరి/ మేడిపల్లి: బోడుప్పల్,ఆగస్టు 20:** భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పని చేయాలని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. బుధవారం బోడుప్పల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి అధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో రాజీవ్‌గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ దేశ ప్రధానంగా పనిచేసి దేశాన్ని సాంకేతిక పరిజ్ఞానంలో ముందంజలో ఉంచిన ఘనత స్వర్గీయ రాజీవ్ గాంధీ కే దక్కుతుందని అన్నారు. ఆయన స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణతో ముందుకు సాగి పార్టీని బలోపేతం చేసి రాహుల్ గాంధీ ని ప్రధానిని చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ యాదవ్,సీనియర్ నాయకులు రాపోలు రాములు,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిలు విశ్వం గుప్త,మహిళా అధ్యక్షురాలు సమతా యాదవ్,మాజీ కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు,పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే, మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి దంపతులు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 20:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం గుండ్లగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పర్రె కరుణాకర్కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మరియు మాజీ సర్పంచ్ ఎసిరెడ్డి మహేందర్ రెడ్డి, పాల సంఘం చైర్మన్ మైదం రంగయ్య,గజ్జల మధుసూదన్ రెడ్డి, భీమగాని వెంకటేష్,చెక్కిలమోహన్, జూకంటి రవి, పాల్గొన్నారు.

## కొంపముంచిన అత్యాశ

### 60 వేలు లంచం తీసుకుంటూ

### నేషనల్ హైవే అథారిటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ అరెస్ట్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 20:** నేషనల్ హైవే అథారిటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్బఅరెస్ట్ అయ్యారు. రూ. 60 వేలు లంచం తీసుకుంటూ బుధవారం సీబీఐ అధికారులకు పట్టుబడ్డారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ టోల్ ప్లాజా పక్కన ఉన్న ఓ వ్యక్తి రెస్టారెంట్ నిర్వహిస్తున్నారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా హైవే పక్కన రెస్టారెంట్ నిర్వహిస్తున్నారని మూయించేస్తామని బెదిరింపులకు దిగారు. దీంతో భయాందోళన గురైన యజమాని లంచం ఇవ్వడానికి రెడీ అయ్యాడు. బుధవారం మధ్యాహ్నం హోటల్ యజమాని నుంచి దుర్గాప్రసాద్ రూ. 60 వేలు లంచం తీసుకుంటుండగా సీబీఐ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కేసు నమోదు చేశారు. దుర్గాప్రసాద్‌కు చెందిన ఇళ్లు, ఆఫీసుల్లో తనిఖీలు చేపట్టారు.

## శంబాల వెంకటేష్‌ను పరామర్శించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 20:** రామన్నపేట మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన శంభాల వెంకటేష్ బైక్ ప్రమాదంలో గాయపడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతుఉండగా వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసు కొని.,రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన నాగార్జునస్కూల్స్ అధినేత మల్లారెడ్డి మాతృమూర్తి ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాజీ సర్పంచులు గంగుల వెంకట రాజిరెడ్డి గుత్తా.నర్సింహారెడ్డి నాయకులు జిల్లా వెంకటేశం ఎర్ర శేఖర్ గౌడ్ సాగర్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి గురజాల రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో యూరియా కోసం రైతుల ధర్నా



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 20:** మహబూబాబాద్ జిల్లా, నెల్లికుదురు మండల కేంద్రంలో, రైతులకు మద్దతుగా యూరియా బస్తాలు ఇవ్వాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపీ మాలోత్ కవిత రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. వర్షాలను సైతం లెక్కచేయకుండా రోజుల తరబడి యూరియా కోసం క్యూలలో నిలబడి కష్టాలు పడుతున్న రైతులను పట్టించుకోకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం ముందుచూపు లేకుండా యూరియాను సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైంది. గతంలో బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రైతన్నలకు పదేళ్లుగా సరిపడా యూరియాను సరఫరా చేస్తే, మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ యూరియాను ఇవ్వలేక రైతులను రోడ్లమీదకి తెచ్చింది అన్నారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సత్కరించిన మాజీ ఎంపిటిసి సాల్వేరు



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 20:** రామన్నపేట మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని స్థానిక మాజీ ఎంపీటీసీ సాల్వేర్ అశోక్ బుధవారం సత్కరించారు. నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏటెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నోముల శంకర్, ప్రధాన కార్యదర్శి అప్పం చెన్నకేశవ్, కోశాధికారి శివరాత్రి రమేష్ లను ఆయన శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విలేఖరి వృత్తి అంటేనే కత్తి మీద సాము లాంటిదని, సేవా భావమే ఈ వృత్తికి ప్రధాన ఆయుధమని ఆయన అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధాన కర్తరిగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడంలో విలేకరుల పాత్ర అత్యంత ముఖ్యమైనదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఎండి ఇబ్రహీం, భైరబోయిన రమేష్, బూరుగు వెంకటేశం, లవణం చంద్రశేఖర్, ఎం.డి. నజీమ్, నడిగోటి కృష్ణ, దేవిరెడ్డి సత్తిరెడ్డి, వీరమల్ల రమేష్, ఎండి ఇర్ఫాన్, కైరం కొండ సంతోష్, నాయకులు నక్క యాదయ్య, నగేష్, శ్రీరాములు, శ్రీకాంత్, లవనం తదితరులు పాల్గొన్నారు

## మృతురాలు కుటుంబానికి అర్థిక సహాయం అందచేత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో,ఆగష్టు 20:** మండలంలోని ఇక్కుర్తి గ్రామానికి చెందిన బోల్లేపల్లి(కొలనుపాక) బుచ్చమ్మ(101)ఇటీవల మరణించారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ పరామర్శించి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందచేశారు.ఆమె మంత్రసానిగా నరవైద్యనిపుణురాలుగా చేసిన సేవలని కొనియాడారు. ఎంతో మందికి పురుడు పోసిన పుణ్య మూర్తిగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో చీరబోయిన మల్కయ్య, బోయిని ఝాన్సీ, దడిగే పరశురాములు, కందుల చిరంజీవి,చీరబోయిన నర్సింహులు, దాసరి యాదగిరి, కందుల ఆనందం, రాజబోయిన స్వామి ,బోడ అబ్బసాయిలు, కందుల యెషయ్య, ఓర్సు కొమురయ్య, సమ్మయ్య, ఓరుగంటి ఉపేందర్, బోదాసు రాజు, రమేష్, బోడ నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీకి ఘన నివాళులు



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 20 :** రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా రాజీవ్ గాంధీ చౌక్ దగ్గర ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారతదేశానికి ప్రాణ త్యాగం చేసిన మహనీయులు రాజీవ్ గాంధీని ఆయన దేశానికీ చేసిన సేవలు మరువలేనివని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోదాస్ పృథ్వీరాజ్,మొహమ్మద్ నాసర్,వనం చంద్రశేఖర్,మొహమ్మద్ రెహాన్,మొహమ్మద్ అక్రం, సాల్వేర్ లింగం,కొత్తపెల్లి అబ్రహం కుమార్, గురజాల అంజిరెడ్డి,కోట సుధాకర్,కేశవ దాస్ వెంకటేశం,ఆముద లక్ష్మణ్,కె అనంత కుమార్ ,గురుకు శివ,మేడి శంకరయ్య,గొలుసుల ప్రసాద్, మోటే రమేష్,పెద్ద గోని వెంకటేశం, ఎండి కరీం,మీర్జా ఖదీర్ ,మహమ్మద్ రిజ్వాన్,మోటె మహేష్,ఎండి అజార్,రవీందర్, రాజు తదితరులు పాల్గొన్నారు

## రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా పూలమాల వేసి ఘనంగా నివాళులు

### - అర్పించిన నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కానుగంటి శ్రీశైలం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగష్టు 20:** యాదాద్రి భువనగిరి జిల్లా నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కానుగంటి శ్రీశైలం బుధవారం రోజున ఆలేరులోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు

# పదవులు, సంపాదనలతో గౌరవం పెరగదు: షాద్ నగర్ ఎమ్మెల్యే

- రూ.2.75 కోట్లతో స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన
- క్రీడలతోనే గొప్ప గౌరవం లభిస్తుంది
- నేను డబ్బులకు ఆశపడే వాడిని కాదు
- ప్రతి హైస్కూల్ లో ఐదు క్రీడా విద్యార్థులను ఎంపిక చేసి 5వేల స్కాలర్ షిప్
- నియోజకవర్గ వ్యాప్తంగా 200 మందికి 5వేల చొప్పున ప్రతినెల స్కాలర్ షిప్
- క్రీడాకారులను సన్మానించిన ఎమ్మెల్యే - ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించిన క్రీడాకారులు




**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 20:** సమాజంలో పదవులు, సంపాదనలతో గౌరవ పెరగదని వాటితో కీర్తి ప్రతిష్టలు ఉండవని కేవలం విద్య, క్రీడల వల్లే పేరు ప్రఖ్యాతులు వస్తాయని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ మినీ స్టేడియం అత్యాధునిక నిర్మాణానికి రూ. 2.75 కోట్ల రూపాయలతో శంకుస్థాపన చేశారు. స్థానిక అధికారులతో కలిసి ఆయన ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ప్రభుత్వ కళాశాల అదేవిధంగా వివిధ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థినీ విద్యార్థులు వందలాదిగా హాజరయ్యారు. **200 మంది క్రీడాకారులకు ప్రతినెల 5వేల చొప్పున స్పోర్ట్స్ స్కాలర్షిప్ లు** షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి హై స్కూల్ నుండి 5 మంది క్రీడాకారులను గుర్తించి వారికి ప్రతినెల 5000 చొప్పున ఏడాది పాటు స్కాలర్షిప్ లు వ్యక్తిగతంగా ఇస్తానని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రకటించారు. తనకు పదవులు సంపాదనపై ఆశలు లేవని భగవంతుడు తనను చూసినంతలో ఈ ప్రాంతానికి ఏదో ఒకటి చేయాలి అందరికీ గుర్తింపు తేవాలని ఉద్దేశంతో సుమారు 40 హైస్కూల్ విద్యార్థులలో క్రీడాకారులను గుర్తించి ప్రతి పాఠశాలకు 5 మంది చొప్పున మొత్తం 200 మందికి ఐదువేల చొప్పున ఉపకార వేతనాలు సొంతంగా ఇస్తానని సంచలన ప్రకటన చేశారు. ఈ ప్రకటనతో విద్యార్థులు, క్రీడాకారులు శుభ్రమాశ్చర్యాలకు గురయ్యారు. ఈ కార్యక్రమంలో ఇంకా పలువురు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిప్యూటీ ఈఈ శ్రీనివాస్, ఏఈ గోపాల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, పట్టణ అధ్యక్షులు చెన్నయ్య, మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, రఘునాయక్, చెంది తిరుపతిరెడ్డి, మాజీ చైర్మన్ విశ్వం, అగ్గనూరు బస్వం, దంగు శ్రీనివాస్ యాదవ్, మసూద్ ఖాన్, మంగులాల్ నాయక్, పురుషోత్తం రెడ్డి, జితేందర్ రెడ్డి, సయ్యద్ ఖదీర్, అందే మోహన్, మహమ్మద్ ఇబ్రహీం, పులిమామిడి శ్రీశైలం గౌడ్, బాలు నాయక్, అంజద్ గోరి, ఆర్ల యాదయ్య, బచ్చలి నరేష్, కబీర్, చిన్న, ఏజాజ్, వాలీబాల్ ప్లేయర్ ఉస్మాన్, చెస్ ప్లేయర్ జర్నలిస్ట్ జగన్ సుమన్, కాంట్రాక్టర్ సిద్ధార్థ్, అలీం తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా ఎరువుల దుకాణాలు నిర్వహిస్తున్న జిల్లాలోని (9) షాపుల లైసెన్సులు రద్దు

- జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని... విజయనిర్మల.




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 20:** జిల్లాలో యూరియా కొరతను అధిగమించేందుకు వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల సంయుక్త తనిఖీలలో భాగంగా అన్ని మండలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీల పంపిణీ అవుతున్న యూరియా నిల్వలను పకడ్బందీగా రైతులకు పంపిణీ చేయడానికి జిల్లా యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుందనీ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల అన్నారు,జిల్లాలోని ప్రైవేటు డీలర్ల యొక్క ఎరువుల నిలువలు యూరియా అమ్మకాలు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ ప్రైవేటు డీలర్ల ద్వారా వీరి నుండి వచ్చిన యూరియా నిలువలను కూడా వ్యవసాయ, పోలీస్, రెవెన్యూ, సంబంధిత టాస్క్ ఫోర్స్, సిబ్బంది ద్వారా నిత్యం పర్యవేక్షిస్తూ రైతులకు యూరియాను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు,జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల ఎరువుల దుకాణాలను టాస్క్ ఫోర్స్ టీములు ముమ్మురంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని,ప్రభుత్వ ఎరువుల నియంత్రణ చట్టం 1985ను అతిక్రమించి ఎరువుల వ్యాపారం నిర్వహిస్తున్న జిల్లాలోని డోర్నకల్ 3, కురవి 2, మరిపెడ 1, చిన్న గూడూరు 1, నెల్లికుదురు 1, మహబూబాబాద్ 1, మొత్తం (9) ఎరువుల దుకాణదారుల లైసెన్సులను తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని,ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా వ్యాపారం నిర్వహిస్తున్న సలార్ తండా లోని ఒక షాప్ ఈశ్వరి ట్రేడర్స్ యజమానులకు షోకాజ్ మెమోలు ఇవ్వడం అయిందని వ్యవసాయ శాఖ అధికారిని ఒక ప్రకటనలో తెలిపారు.ముఖ్యంగా ప్రైవేటు ఎరువుల డీలర్స్ వారికి వచ్చే యూరియా, ఇతర ఎరువుల నిల్వలను పకడ్బందీగా స్టాక్ రిజిస్టర్లలో ఈపాస్ మిషన్లలో, పొందుపరిచి బిల్లుల రూ పంలో రైతులకు ప్రతి భస్త అందించాలని, ఆదేశిస్తూ నిబంధనలు పాటించని ప్రైవేటు డీలర్లను వారి లైసెన్సులను రద్దు చేస్తామని అలాగే వారిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు,

# నేటి గ్లోబలైజేషన్‌లో కుల వృత్తులు, చేతివృత్తులు కనుమరుగవుతున్నాయి

- మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్



**తొలి అక్షరం/హనుమకొండ ఆగస్టు 20:** హనుమకొండ జిల్లా స్వర్ణకారుల సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి బుధవారం హనుమకొండ చౌరస్తాలో వీనస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. మల్టీ నేషనల్, మల్టీ బ్రాండింగ్ కంపెనీల కారణంగా చిన్న కుటీర పరిశ్రమలు అస్తిత్వం దెబ్బతింటుందని వృత్తి కులాలు ముఖ్యంగా బీసీ కులాలు సంఘటితం కావలసిన సందర్భం ఏర్పడిందని అన్నారు.మల్టీ నేషనల్ కంపెనీల కారణంగా స్వర్ణకారుల జీవనం వ్యాపారం గడవడం ఇబ్బంది అవుతుందని ఈ ప్రతికూల పరిస్థితుల్లో స్వర్ణకారులు అందరూ సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. వెండి బంగారు ఆభరణాలు తయారీలో ఆయాభివృద్ధి కులాల వారే ఉండాలని ఆ వైపుగా సంఘం కృషి చేయాలని కోరారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని శాలువాతో సన్మానించారు.నూతన కార్యవర్గంగా ఎన్నికైన వారిలో సంఘం అధ్యక్షులుగా పానుగంటి శ్రీధర్,ప్రధాన కార్యదర్శిగా మణింద్రనాథ్, కోశాధికారిగా సతీష్,ఉపాధ్యక్షులుగా బ్రహ్మం, రవి,రాజ్ కుమార్,ప్రసాద్ పూర్వచందర్,గౌరవ సలహాదారులుగా కోటేశ్వర్ రావు,కమలాకర్, రవీంద్ర,చక్రపాణి ముఖ్య సలహాదారులుగా మధు సుధనాచారి,సహకార దర్శులుగా రత్నాకర్,ప్రవీణ్ కార్యవర్గ సభ్యులుగా వాసు,వేణు,అనిల్,ప్రణయ్,రాజు, వెంకటేశ్వర్లు,శ్రీనివాస్, అరవింద్,కిరణ్,శ్రీనివాస్, గాయత్రి లను ఎన్నుకొన్నారు.

# వ్యాపార రంగంలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తేనే ఆర్థిక అభివృద్ధి సాధ్యం

- మొగలిగిద్ద గ్రామంలో మహాలక్ష్మి ఎలక్ట్రికల్ షాపును ప్రారంభించిన వై. అంజయ్య యాదవ్



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 20:** వ్యాపార రంగంలో రాణించాలన్న, ఆర్థికంగా ఎదగాలను నాణ్యత ప్రమాణాలు పాటించడం తప్పనిసరి అని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. బుధవారం గ్రామానికి చెందిన శివకుమార్ నూతనంగా నెలకొల్పిన మహాలక్ష్మి ఎలక్ట్రికల్ షాప్ ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించడంతోపాటు, నిత్య అందుబాటులో ఉండాలని సూచించారు. పోటీ ప్రపంచంలో ఆర్థికంగా ఎదగాలంటే ఇప్పటికప్పుడు మార్కెట్ డిమాండ్ అంచనా వేస్తూ, వినియోదారులకు నాణ్యమైన వస్తువులను అందించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో సైతం పట్టణాలకు దీటుగా ఎలక్ట్రికల్ షాప్ లను నిర్వహించడం అభినందనీయమని, స్వయం ఉపాధితో రాణించాలనే దృఢసంకల్పంతో వ్యాపార కేంద్రాలను నెలకొల్పడం సంతోషకరమన్నారు. ఇందులో భాగంగానే షాప్ నిర్వాహకులు శివ కుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, నటరాజ్, నాయకులు బుగ్గకృష్ణ, బాలరాజు, మహేష్, రాము, శివ తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# విద్యార్థి పోరుగర్జన జీపు యాత్ర

- భారీ ఎత్తున అడుగడుగునా విద్యార్థుల మద్దతు



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 20:** మూడో రోజు కురవి మండలానికి చేరిన విద్యార్థి పోరుగర్జన జీపు యాత్ర వందలాదిమంది విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ అనంతరం అంబేద్కర్ సెంటర్లో బహిరంగ సభ యాత్రకు సంఘిభావం తెలిపిన వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు. కురవి మండలంలోని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నేతలు డిమాండ్ చేశారు.విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతాం అన్నారు.ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గందసిరి జ్యోతి బసు,పట్ల మధు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు మనోహర్, శ్రీనివాస్,కృష్ణయ్య విద్యార్థి పోరు గర్జన యాత్ర బృందసభ్యులు ఎండి అమీర్, గుండ్ల రాకేష్, కొడవండ్ల ఉదయ్, కొలిపాక వీరేందర్,శృతి, సమీర్, మహేష్,ఆకాష్,గణేష్,తదితరులు పాల్గొన్నారు

# ఐటీ టెలికం రంగాల పురోగతికి శ్రీకారం చుట్టిన గొప్ప సంస్కరణవాది రాజీవ్

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నూకల అభినవరెడ్డి**

**మరిపెడలో రాజీవ్ గాంధీ జయంతి నివాళి**



**తొలి అక్షరం/మరిపెడ, ఆగస్టు 20:** ప్రధానిగా రాజీవ్ దేశంలో అనేక విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారనీ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నూకల అభినవ్ రెడ్డి తెలిపారు బుధవారం దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి నివాళీ వేడుకలు మరిపెడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ... ప్రధానిగా రాజీవ్ దేశంలో అనేక విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. ఐటీ, టెలికాం రంగాల పురోగతికి ఎనలేని కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన కుటుంబం మొత్తం దేశానికి, దేశ ప్రజల సేవలకే అంకితమైందన్నారు. ప్రధానిగా రాజీవ్‌గాంధీ అనేక సంస్కరణలు తెచ్చి దేశాన్ని అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్ షేక్ అబ్జల్ గంగయ్య ఉప్పలయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ 84వ స్నాతకోత్సవంలో పట్టా పొందిన డాక్టర్ రుక్సానా మొహమ్మద్



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 20:** ఉస్మానియా విశ్వవిద్యాలయం లో ఈ నెల 19 వ తేదీన జరిగిన 84 వ స్నాతకోత్సవంలో ఖానాపురం మండలం, ధర్మారావుపేట గ్రామానికి చెందిన డాక్టర్ రుక్సానా మొహమ్మద్ వాణిజ్య శాస్త్ర విభాగం లో పీఎచ్డీ అవార్డు ఓయు కులపతి, రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ, భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం చైర్మన్ డాక్టర్ నారాయణన్, ఓయు ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ చేతుల మీదగా అందుకున్నారు.డాక్టర్ రుక్సానా మొహమ్మద్ నర్సంపేట డిగ్రీ కళాశాలలో డిగ్రీ చేసి, ఉస్మానియా యూనివర్సిటీ కళాశాలలో పీజీ పూర్తి చేసి, జాతీయ అర్హత పరీక్ష లో అర్హత సాధించారు తదనంతరం యూనివర్సిటీ అత్యున్నత స్థాయి పిఎచ్డీ పూర్తిచేశారు. ఆమె చిన్ననాటి నుండి చదువుల్లో అనేక అవార్డులు రివార్డులు అందుకోవడంతో పాటు చిత్రలేఖనం, కవిత్వాల రచనలో కూడా రాణిస్తున్నారు. తనలాంటి విద్యార్థుల కు మార్గదర్శనం చేయాలనే లక్ష్యంతో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా 2013 లో నాటి ఏపీపీఎస్సీ రాత పరీక్ష, ఇంటర్వ్యూ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో నియమితులయ్యారు. బదిలీ ప్రక్రియలో ప్రస్తుతం భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విధులు నిర్వహిస్తున్నారు.నిరుపేద కుటుంబానికి చెందిన ఆమె అత్యున్నతమైన విద్యను అభ్యసించి విశ్వ విద్యాలయ స్థాయిలో మంచి గుర్తింపు పొందటం పట్ల గ్రామంలోని ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**- గణపురం(ము) PACS మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి...**



**తొలి అక్షరం/గణపురం,ఆగస్టు 20:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండలంలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు మొరంచ వెంబడి నీట మునిగిన వరి పొలాలను అంచనవేసి రైతులకు నష్టపరిహారం అందించాలని ఘనపురం మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి అన్నారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరి పంట పూర్తిగా దెబ్బతిందని పొలాల్లో ఇసుక దిబ్బలు పేరికపోయాయని, పత్తి పంట నష్టం జరిగిందని పంట నష్టం విషయంలో ప్రభుత్వం స్పందించి వ్యవసాయ శాఖ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నష్టం అంచనా వేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి, జిల్లా అధికారులకు పూర్ణచంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు..... గ్రామపంచాయతీలో పాలకవర్గాలు లేక వర్షాల కారణంగా దోమల నివారణలో జాప్యం జరుగుతుందని అధికారులు వెంటనే స్పందించి పరిశుభ్రత చర్యలు చేపట్టాలని కోరారు....

## ఓసీ త్రీ మట్టిని ఉంచితంగా అందించాలి

**- బీజేపీ మండల అధ్యక్షుడు ఊర నవీన్ రావు**


**- ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత**



**తొలి అక్షరం/గణపురం,ఆగస్టు 20:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఓసీ త్రీ మట్టిని ఉంచితంగా అందించాలి బీజేపీ మండల అధ్యక్షుడు ఊర నవీన్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో భాస్కర్ కు స్థానిక బీజేపీ నాయకులతో కలిసి ఆయన వినతి పత్రం అందజేశారు.ఆయన మాట్లాడుతూ... గణపురం మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో అర్హులైన లబ్దిదారులు ఇండ్లు నిర్మించుకుంటున్నారు. అయితే గృహ నిర్మాణంకు మట్టి తప్పనిసరి అవసరం ఏర్పడుతుంది, కానీ ఆయా గ్రామ పంచాయతీల్లో మట్టి లభ్యత లేకపోవడం, ఉన్న ప్రాంతంలో మట్టి తీసేందుకు ఇరిగేషన్, రెవెన్యూ శాఖ నుండి అనుమతి లేకపోవడంతో ఇంటి నిర్మాణ లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.17 గ్రామపంచాయితీల్లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి లబ్ధిదారులకు ఆయా గ్రామ పరిధిలో మట్టి లభ్యత లేదనందున సింగరేణి ఓసీ త్రీ మట్టిని సింగరేణి అధికారులతో మాట్లాడి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచితం గా ఇప్పించాలని ఎంపీడీవోను కోరారు. మండల సీనియర్ నాయకులు సోమా దామోదర్, దుగ్గిశెట్టి పున్నం చందర్ మహిళా నాయకురాలు బొల్లం అరుణ మండల ప్రధాన కార్యదర్శి చెలమల ప్రవీణ్, కోశాధికారి రాజశేఖర్, భూక్యా హరిలాల్, రేపాక సంతోష్ దూడపాక సతీష్, రాజేష్, సందీప్ పాల్గొన్నారు

# సీఎం సహాయనిధి 60 వేలకు మించి రావడం లేదు...

- ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
- ఆసుపత్రి ఖర్చుల్లో 50% వరకైనా ఇవ్వాలి..
- బీద ప్రజలకు అండగా నిలబడాలి
- మీడియా ద్వారా సీఎంకు సూచించిన ఎమ్మెల్సీ
- షాద్ నగర్‌లో సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 20:** బీద ప్రజలకు అండగా నిలబడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు 60 వేలకు మించి ఇవ్వడం లేదని, తద్వారా ఎక్కువ మొత్తంలో ఖర్చు చేసుకున్న బీద ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని ఉమ్మడి పాలమూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. బుధవారం షాద్నగర్ పట్టణ కేంద్రంలోని పరిగి రోడ్డులోని ఎమ్మెల్సీ కార్యాలయంలో ఆయన సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేకపోతుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ 50 నుంచి 60 శాతం వచ్చేలా చూశారని ఆయన గుర్తు చేశారు. సహాయనిధికి బీద ప్రజలే ఎక్కువగా దరఖాస్తు చేసుకుంటారని అలాంటివారికి ఆస్పత్రి ఖర్చుల్లో 50 శాతం అయినా అందజేసేలా చూడాలని మీడియా ద్వారా సీఎం రేవంత్ రెడ్డిని ఆయన కోరారు. అదే విధంగా ఒకటి రెండు ఆసుపత్రులలో మాత్రమే ఎల్ ఓ సి లు రావడం జరుగుతుందని, అన్ని ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి అందేలా చూడాలని ఆయన సూచించారు. రోడ్లు అస్తవ్యస్తంగా ఉండడం వల్ల చాలా చోట్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డు ప్రమాదాల్లో సైతం గాయపడిన బాధితులకు ప్రభుత్వము అండగా నిలబడాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని ఆయన తెలిపారు. వర్షాలకు అస్తవ్యస్తంగా తయారైన రోడ్లను వెంటనే బాగు చేయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. **సహాయం పొందింది వీరే...** భూత్పూర్ మండల కరివేన గ్రామానికి చెందిన ఎం.చంద్రశేఖర్ రెడ్డి 2 లక్షలు, కడ్తాల్ మండల్ ఎక్కువైపల్లి గ్రామానికి చెందిన జోగు శ్రావణ్ 2 లక్షలు, దేవరగద్ర కు చెందిన ఏ.పుష్పలత కు 2 లక్షల 20 వేల LOC లు, షాద్ నగర్ కు చెందిన జైనాబి, శ్రీనివాస కాలనీకి చెందిన కే. అశోక్, పద్మావతి కాలనీ కి చెందిన వి.ధరణి దేవి, బూరుగు గడ్డ తండాకు చెందిన మూడవత్ మంగమ్మ, దేవునిపల్లి గ్రామానికి చెందిన జి మంజుల, బూర్గుల గ్రామానికి చెందిన లింగారెడ్డిగూడ నరసింహులు, కిషన్ నగర్ గ్రామానికి చెందిన కావేటి మంగమ్మ లకు సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫరూక్ నగర్ వైస్ ఎంపీపీ మౌనిక హరికృష్ణ గౌడ్, కిషన్ నగర్ మాజీ సర్పంచ్ శ్రీశైలం యాదవ్, దేవుని పల్లి మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్, బురుగు గడ్డ తాండ అధ్యక్షుడు రవీందర్ నాయక్, దేవునిపల్లి బిఆర్ఎస్ గ్రామ పఅధ్యక్షుడు యాదయ్య, నగరం శ్రీనివాస్ గౌడ్, జయంత్ రెడ్డి, గోవిందు, మల్లయ్య, సురేష్, మహేష్ , కుమ్మరి ప్రశాంత్, మంగలి శివ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి కొత్త శోభ

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్ టిటిడి బోర్డు సభ్యుడు నర్సిరెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 20:** జానంపేట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి కొత్త శోభ సంతరించుకుందని అంగ రంగ వైభవంగా జానంపేట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి మహా కుంభ ప్రోక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని ఇది భక్తుల గొప్పతనం అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలకు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్, టిటిడి బోర్డు సభ్యుడు నర్సిరెడ్డి బుధవారం హాజరయ్యారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు ఆధ్వర్యంలో మహా కుంభ ప్రోక్షణ మరియు పవిత్రోత్సవాల్లో భాగంగా మహా పూర్ణావతి కార్యక్రమానికి హాజరైన అనతరం ఆలయ అర్చకులు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్, టిటిడి బోర్డు సభ్యుడు నర్సిరెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, నేతలు అగ్గనూర్ బస్వం, చెంది తిరుపతి రెడ్డి, ఇబ్రహీం, రఘు నాయక్,శ్రీనివాస్ యాదవ్, అందే మోహన్ ముదిరాజ్, బాబా అలీ, బాలరాజు గౌడ్, శ్రీకాంత్ రెడ్డి,శ్రీను నాయక్, సురేష్ రెడ్డి, కుమారస్వామి గౌడ్, నర్సింలు వీరశం, నీరటి వాసు, జగదీశ్, సీతారాం, శ్రీనివాస్, ముబారక్ అలీ ఖాన్, ఖదీర్, బచ్చలి నరేష్, తుపాకుల శేఖర్, శేఖర్ జంగారి రవి,,మసూద్ ఖాన్,షఫీద్దీన్, సాయి కిరణ్, రాజేష్ గౌడ్, యాదిగిరిమన్నే రవి ముదిరాజ్, పట్టణ ప్రముఖులు అందే బాబయ్య, సాయిఈశ్వర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, పలబట్ల బలరాజ్, కిశోర్, కానుగు రాం భూపాల్, అంతయ్య, దామోదర రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ సంపాదించిన నిరుపేద గిరిజన యువకుడు నరేందర్

- మరిపెడ మండలం వెంకపాడు గ్రామంలో తొలి డాక్టరేట్



**తొలి అక్షరం/మరిపెడ ఆగస్టు 20:** పేద గిరిజన కుటుంబంలో పుట్టి తల్లి తండ్రి చిన్నతనంలోనే కోల్పోయి గవర్నమెంట్ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో అన్నం తింటూ 6వ తరగతి నుండి పీహెచ్డీ వరకు గవర్నమెంట్ స్కూల్లో హాస్టల్లో చదువుకున్న నేను ఈరోజు ఉస్మానియా యూనివర్సిటీ లో గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా తీసుకోవడం చాలా చెప్పుకోదగిన విషయం అయినప్పటికీ పెళ్ళి చేసుకొని ఇద్దరు ఆడపిల్లలను చదివిస్తూ కుటుంబాన్ని పోషిస్తూ వెంకంపాడు గ్రామానికే తొలి విద్యావంతుడు మొదటి phd చేసిన వ్యక్తి కుటుంబాని మరియు ఊరికే మంచి పేరు ప్రఖ్యాతి సంపాదించిన నరేందర్ కు జే జే లు కొట్టాల్సిందే తల్లి తండ్రి మొత్తం బడి హాస్టల్ అనుకొని పండగలకు అందరూ ఇంటికి వెళ్ళితే ఒంటరిగా హాస్టల్ కు పరిమితం అయ్యి 20సంవత్సరాల పోరాటమే ఈరోజు పలితం కావున గ్రామ ప్రజలు కొంతమందికి తెలవకుండా పండుగలు పెళ్ళిలు బంధువులు సంతోషాలు అన్నిటికి దూరమై సుదీర్ఘ పోరాట ఫలితమే బందువుల సపోటు లేకున్నా అమ్మ నాన్న కుటుంబ సభ్యుల సపోటు లేకున్నా కనీసం తను ఉన్నాడన్న విషయమే మరిచి బంధువులను అందరూ దూరం చేసినా బాధ పడకుంట పట్టు వదలక ఉడుంపట్టులాగ చదువే నా ప్రపంచం చదువే నా ప్రాణం గా కష్టపడ్డ ఫలితమే ఈరోజు గవర్నర్ చేతులగమీదుగా తీసుకునే అంత ఎదిగాడు పేదరికానికి చదువుకు సంబంధ లేదు మనిషి అనుకుంటే ఏదైనా సాధించ వచు అని రుజువు చేసిన వ్యక్తి నరేందర్ డబ్బు పెట్టి ప్రవేట్ లో చదవని సమాజంలో ఇలాంటి వ్యక్తులు ఈరోజుల్లో దొరకడం చాలా కష్టం అందుకు నరేందర్ కు మనసు పూర్తిగా అభినందనలు తెలియజేససా

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవి రాథోడ్.



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 20:** బుధవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. రవి రాథోడ్ కేసముద్రం, ఇనుగుర్తి మండలాల పరిధిలోని కొరుకొండపల్లి గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని (పిహెచ్సి ఇనుగుర్తి పరిధి) మరియు ధనసరి గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని ( పి హెచ్ సి కేసముద్రం పరిధి) సందర్శించారు.ఈ సందర్శనలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఆరోగ్య సిబ్బందితో సమీక్ష నిర్వహించి ముఖ్యమైన సూచనలు ఇచ్చారు. ప్రత్యేకంగా ప్రస్తుత కాలంలో వ్యాప్తి చెందే సీజనల్ వ్యాధులపై గ్రామ ప్రజల్లో అవగాహన కల్పించాలని, వర్షాభావ పరిస్థితుల్లో వైద్య సిబ్బంది స్థానికంగా ఉంటూ ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ఎవరైనా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే అలాంటి వారిపై చర్యలు తప్పవన్నారు. అవసరమైతే గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని, ప్రతి కార్యక్రమానికి సంబంధించిన రికార్డులను సమగ్రంగా, క్రమబద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు.మాతా శిశు సంరక్షణ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల నమోదు 12 వారాల్లో జరగాలని, సాధారణ ప్రసవాలు అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరిగేలా పర్యవేక్షించాలన్నారు , ఎవరైనా అబార్షన్లు ప్రోత్సహిస్తే అలాంటి వారి సమాచారాన్ని ప్రభుత్వ వైద్యులకు అందించాలన్నారు. సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించాలని,పిల్లలకు వంద శాతం వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని, అసంక్రమిత వ్యాధులైన బిపి షుగర్, క్యాన్సర్ వ్యాధులు నిర్ధారణ 30 సంవత్సరములు పైబడిన వారందరినీ పరీక్షించాలని, రెండు వారాలకు పైన దగ్గుతో బాధపడుతున్న వ్యక్తులకు తెమడ పరీక్షలు చేయాలని,టెలి మెడిసిన్ సేవలను వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ నంబి కిషోర్, డిప్యూటీ డెమో ప్రసాద్, సి హెచ్ ఓ సాజిద్, హెచ్ ఈ ఓ లోక్య, యం ఎల్. హెచ్ పి లు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బయ్యారంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుక

- మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాల వేసి జయంతి వేడుకలు చేశారు.




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 20:** పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ భారతదేశానికి ఎనలేని సేవలు అందించారని.ఆధునిక భారత రూపకర్త, ఐటీ విప్లవ పితామహుడు రాజీవ్ గాంధీ వల్లే భారతదేశం ఈ రోజుల్లో ఆర్థిక, సాంకేతిక రంగాలలో ప్రతిష్ఠంగా ఉందని, దేశ భవిష్యత్తు యువతలో ఉందని తెలిసి యువతకు 18 సంవత్సరాలకే ఓటు కల్పించే విధానం తీసుకువచ్చి దేశంలో ఎన్నో విప్లమాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు విదేశీ విధానంలో చురుకైన పాత్రను పోషించి ప్రపంచ దేశాలతో భారతదేశం పోటీపడేలా చేశాడు.రాజీవ్ గాంధీ స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్ ఇచ్చేందుకు కృషి చేశారు. రాజీవ్ గాంధీ మనదేశంలో ఉన్నటువంటి యువతకు స్ఫూర్తిగా నిలిచి దేశ సమగ్రతను కాపాడే క్రమంలో ఆయన ప్రాణాలు సైతం అర్పించారని ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తమ్మిశెట్టి రాందాస్, బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తిని రామ్మూర్తిగౌడ్, (రామగుండాల మాజీ సర్పంచ్, బయ్యారం మండల సర్పంచ్ ల ఫోరమ్ మాజీ అధ్యక్షులు) పోలేబోయిన వెంకటేశ్వర్లు.(కోయగూడెం గ్రామ మాజీ సర్పంచ్) పూసం రమేష్– మణెమ్మ, తునికిపాటి నాగేందర్, బొల్లి వెంకటకృష్ణ, నద్దునూరి లింగయ్య, తొట్టి అశోక్, (రామగుండాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు) దూదికట్ల మోహనరావు, చల్లా కృష్ణ, పార్శిక రాజు, హరీరామ్, షైక్ కరీం, యెలుగేటి సునీల్, షైక్ సైదుబాబు, గుర్రం సాయి రెడ్డి, షైక్ నిజం పాల్గొన్నారు.

# యూరియా పంపిణీపై రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకుంటుంది

**ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేయాలి**

**రైతులను ఇబ్బంది పెడితే లైసెన్సులు రద్దు చేసి చర్యలు తీసుకుంటాం**

**జిల్లా వ్యాప్తంగా ఎరువుల దుకాణాల తనిఖీ**

**స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన యంత్రాంగం**

**డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటాము... జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 20:** బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని ఇందిరాగాంధీ సెంటర్ వెంకటేశ్వర ఎరువులు దుకాణం, సాలార్ తండ ప్రాంతాలలోని ఫర్టిలైజర్ షాపులను, మరిపెడ మండలం ఎల్లంపేట స్టేజి, కురవి మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను, గోడౌన్ల లోని ఎరువుల నిల్వలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాకు నమోదును అధికారులతో కలిసి పరిశీలించారు. ఎరువుల రైతులతో మాట్లాడారు. ఎరువుల గురించి ఆందోళన చెందరాదని సమృద్ధిగా నిలువలు ఉన్నట్లు తెలియజేశారు. యూరియాను కొనుగోలు చేసేటప్పుడు రైతులు భూమి వివరాలు ఆధార్ కార్డును పరిశీలించి ఇవ్వవలసిందిగా వ్యాపారస్తులకు సూచించారు. ఆన్లైన్ విధానం ఓపి ఎంఎస్ ద్వారా మాత్రమే యూరియాను పంపిణీ చేయాలన్నారు. అనవసరంగా కృత్రిమ కొరత సృష్టించాలని చూస్తే, అధిక ధరలకు విక్రయించిన, అక్రమ నిలువలు చేసిన, శాఖపరమైన చర్యలు తీసుకొని లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని, వారు హెచ్చరించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం నుండి జిల్లాకు కావలసిన డిమాండ్ మేరకు యూరియాను తెప్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తెలియజేశారు. మరిపెడ మండలం తానంచర్ల, దంతాలపల్లి మండల కేంద్రంలోని అయ్యప్ప టెండరస్ ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేసిన (రెవెన్యు) అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్ షాపులోని స్టాక్ నిల్వలను, తీసుకున్న వారి రశీదు లను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో వ్యవసాయ శాఖ అధికారులు, విజయనిర్మల, శ్రీనివాస్, సంబందిత మండలాల తహసిల్దార్ లు, రాజేశ్వరరావు, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# సీఐని కలిసిన బీజేపీ నేతలు




**తొలి అక్షరం/గణపురం,ఆగస్టు 20:** గణపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కరుణాకర్ రావును బుధవారం మండల బిజెపి నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐని శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు సోమా దామోదర్, దుగ్గిశెట్టి పున్నం చందర్, మహిళా నాయకురాలు బొల్లం అరుణ, మండల ప్రధాన కార్యదర్శి చెలమల ప్రవీణ్, కోశాధికారి వడ్డెం రాజశేఖర్, బిల్లా దేవేందర్, రేపాక సంతోష్, భూక్యా హరిలాల్, దూడపాక సతీష్, సందీప్, దూడపాక రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


# నేటి నుండి దర్గా ఉత్సవాలు ప్రారంభం

**దేశ నలుమూలల నుంచి రానున్న భక్తులు**

**ఉర్సు ఉత్సవాలు విజయవంతం చేయాలి**

**మీడియా సమావేశంలో పీఠాధిపతి ఖుస్రు పాషా**



**తొలి అక్షరం/కాజీపేట/ఆగస్టు 20:** ప్రతి ఏట మూడు రోజులపాటు జరిగే కాజీపేట దర్గా ఉత్సవాలు ఈనెల 21వ తేదీ గురువారం నుంచి 23వ తేదీ శనివారం వరకు జరుగుతాయని ఈ ఉత్సవాలకు దేశవ్యాప్తంగా భక్తులు పెద్ద ఎత్తున హాజరుకారున్నారని దర్గా పీఠాధిపతి ఖుస్రు పాషా చెప్పారు. కాజీపేట దర్గాలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ఉత్సవానికి సంబంధించిన వివరాలు వివరించారు. 21వ తేదీ గురువారం అర్ధరాత్రి దర్గా పీఠాధిపతి ఖుస్రు పాషా బడే గర్ నుంచి వెండి పాత్రలో గంద లేవనం, వస్త్రాలను, రోజ్ వాటర్ ను గుర్రాలు బ్యాండ్ మేళాలతో సందల్ యాత్ర ఉంటుందని చెప్పారు. ర్యాలీ అనంతరం రోజ్ వాటర్ తో బియబాని సమాధికి ర్యాలీగా చేరుకుని సమాధిని కడిగి శుద్ధి చేసి గంధ లేపనాన్ని పూసి పూలమాలలు, పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. 22వ తేదీ శుక్రవారం సర్వ మతాలు ఒకటే అనే అంశంతో యూనిటీ కాన్ఫరెన్స్ తో పాటు దర్గాల భక్తులు మొక్కులు చెల్లిస్తూ ఉత్సవం కొనసాగుతుంది. 23న శనివారం బాదావ ముగింపులో ఫకీర్ల విన్యాసాలు ఉంటాయి. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలతో ఉర్సు ఉత్సవ ముగింపు ఉంటుందని చెప్పారు. ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి తో పాటు రాష్ట్ర మంత్రులకు ఆహ్వానం అందించామని రాష్ట్రవ్యాప్తంగా అనే కాకుండా ఇతర దేశాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరుకానున్నారని చెప్పారు. ఉత్సవాలకు ఎలాంటి ఆటం కలుగకుండా ప్రభుత్వ అన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

# శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నైతిక విలువలతో కూడిన వ్యక్తిత్వ వికాసం అనే అంశంపై సెమినార్

**● ముఖ్య అతిథిగా హైదరాబాద్ రామకృష్ణ మఠ్ అధ్యక్షులు స్వామి బోధమయానందజీ**






**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 20:** భవిష్యత్ తరాల బాల బాలికలు నైతిక విలువలతో కూడిన వ్యక్తిత్వ వికాసం ఎలా పెంపొందించుకోవాలి అనే అంశంపై "సెమినార్" హనుమకొండ శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు కటంగూరు సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. దీనిలో ముఖ్య అతిథి హైదరాబాద్ రామకృష్ణ మఠ్ అధ్యక్షులు స్వామి బోధమయానందజీ ప్రధాన వక్తగా భవిష్యత్ తరాల పిల్లలు నైతిక విలువలతో కూడిన వారి వ్యక్తిత్వ వికాసం, సర్వతోముఖాభివృద్ధి సభ్య సమాజానికి,దేశ పురోగమనానికి ఎలా దోహదపడుతుందో పలు ఉదాహరణలతో తమ సందేశంలో తెలియ జేశారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ...పిల్లలలో, ఉపాధ్యాయులలో ఆత్మవిశ్వాసము,ఆత్మ నిబ్బరం, దేశభక్తి మొదలైన విషయాల గురించి విశదీకరించారు. ప్రతి విద్యార్థి స్వామి వివేకానంద చెప్పినట్లుగా ఒక సింహం వలె తయారవ్వాలని శారీరకంగా, మానసికంగా, బాగా బలిష్టంగా ఉన్నప్పుడే దేశం బాగా అభివృద్ధి చెందుతుందని స్వామి బోధమయానంద ఉద్ఘాటించారు. వివేకానంద భావ ప్రచార పరిషత్ తెలంగాణ బాధ్యులు సూర్యప్రకాష్ భవిష్యత్ తరాలకు వివేకానంద బోధనలను అవగాహన కల్పించినట్లు తమ సంస్థ కృషిని వివరించారు. లక్షణాచారి మాట్లాడుతూ, పిల్లలు స్వామి వివేకానంద బోధనలను అనుసరించాలని వారు నడిచిన మార్గంలో నడిస్తే భవిష్యత్తు చాలా బాగుంటుందని,ఎటువంటి అపోహలకి, అపశృతులకు తావీయకుండా, అవమానాలకి గురికాకుండా,సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదుగాలని తెలియజేశారు. హడుప్సా ప్రధాన కార్యదర్శి మాడుగుల సంతోష్ రెడ్డి మాట్లాడుతూ ఈ సెమినార్ లో పాల్గొనడం మా పిల్లల అదృష్టంగా ఇలాంటి కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. కార్యక్రమంలో శారద విద్యానికేతన్ వరంగల్ కరస్పాండెంట్ మరియు సేవా సమితి ఆదర్శ ధర్మకర్త సురేష్ రామకృష్ణ సేవా సమితి భవన నిర్మాణానికి స్వామి బోధమయానందజీ సమక్షంలో మరో 50 వేల రూపాయల చెక్కును విరాళంగా అందజేసి విశిష్ట ధర్మకర్త గా ఇవ్వబడిన దాతృత్వం ప్రశంసనీయమైందని సేవా సమితి అధ్యక్షులు కటంగూరు సత్యనారాయణ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ సభ్యులు స్వామి వివేకానంద పోస్టర్ ఆవిష్కరించారు. హాజరైన విద్యార్థిని విద్యార్థులందరికీ స్వామి వివేకానంద పుస్తకాలతో పాటు వివేకానంద పోస్టర్ని కూడా బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో "హడుప్స" సభ్య విద్యాసంస్థల ప్రిన్సిపల్స్ కరస్పాండెన్స్,రామారావు,వెంకట్ రెడ్డి,వెంకటరమణ తదితర ఉపాధ్యాయులు మరియు 8 నుండి 10 తరగతులకు చెందిన బాలబాలికలు దాదాపు 1200 మంది పాల్గొన్నారు. సేవా సమితి బాధ్యులు శ్రీనివాస స్వామి,విష్ణువర్ధన్ రెడ్డి,కేవిరావు, సూర్య, అరుణ్, విష్ణు,భద్ర,స్వరూప,అంజనీ దేవి, సరోజనమ్మ, లక్ష్మీ రావు,పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఫెర్టిలైజర్ షాప్‌ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ హనుమంతరావు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 20:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో ఫెర్టిలైజర్ షాప్ ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు. షాప్ లైసెన్స్, ఎరువుల లైసెన్స్ లు ఉన్నాయా లేవా అని చెక్ చేశారు. షాప్ లో యూరియా, డిఏపి స్టాక్ ని చెక్ చేశారు. యూరియా పూర్తిగా అయిపోవడంతో వెంటనే సంబంధిత అధికారులకి ఫోన్ చేసి పంపించాలి అన్నారు. షాప్ ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన రైతుతో మాట్లాడారు. షాప్ యజమాని రేట్లు ఎక్కువకి ఇస్తున్నాడ, తక్కువకి ఇస్తున్నారా, వాళ్ళు ఇచ్చిన మందులు కొనుగోలు చేయాలని ఏమైనా ఇబ్బంది పెడుతున్నారా అని అడిగారు. ప్రతి ఎరువుల దుకాణంలో ఒక్కో రైతు వారీగా కొనుగోలు చేసిన మందులు, విత్తనాలు రిజిస్ట్రార్ ఉండాలి అని చెప్పారు. నానో యూరియా సరఫరా చేస్తున్నారా,గతంలో ఇక్కడ రైతులు వాడిన వారు ఉండే వాళ్ళతో మాట్లాడి నానో యూరియా పంటకి వాడటం వలన జరిగే లాభాన్ని మిగతా రైతులకు అర్థం అయ్యేలా ప్రచారం చేయించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి లావణ్య, ఎంపిడిఓ జె రాములు నాయక్, ఎంపిఓ జె పద్మావతి,మనీషా, రైతులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు..

**● దేశ అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ సేవలు చిరస్మనీయం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు**

**తొలి అక్షరం/కేసముద్రం:** నవ భారత నిర్మాత మాజీ ప్రధాని, భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం రోజున కేసముద్రం మండల కేంద్రంలో గాంధీ సెంటర్ నందు రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు మహబూబాబాద్ జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి పిసిసి మెంబర్ దశ్రు నాయక్ ఈ సందర్భంగా నాగేశ్వర్ రావు గారు మాట్లాడుతూ...ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని దేశంలో ప్రవేశపెట్టి ఎంతో మంది యువతకు ఉపాధి కల్పన, దేశ అభివృద్ధిలో కీలక పాత్ర వహించారని అన్నారు. అలాగే గ్రామపంచాయతీలకు నేరుగా కేంద్రం నుండి నిధులను పంపిణీ చేసి గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని చెప్పారు. రాజీవ్ గాంధీ యువతకు ఐకాన్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను పునికి పుచ్చుకున్న రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ముందున్న కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సుందర్ వెంకన్న మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఎండీ ఆయుబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి, నాయకులు దామరకొండ ప్రవీణ్,వేముల శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ వెంకన్న,గ్రామ పార్టీ అధ్యక్షులు పోలేపల్లి వెంకట్ రెడ్డి,ఖెలియ, భూలోక్ రెడ్డి,పోకల శ్రీనివాస్, తరాల సుధాకర్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్, ఎండీ రషీద్ ఖాన్, ఎండీ నవాజ్ అహ్మద్, మాజీ ఉప సర్పంచ్ రఫీ, మాజీ వార్డు మెంబర్ బాలు నాయక్,సాంబయ్య,అల్లం నిరంజన్,కనుకుల రాంబాబు,నయీం,తోట అఖిల్, ముజ్జు షేక్,కాత్రేవుల హరికృష్ణ, ఎండీ సమీర్, ఎండీ అలీమ్, కొల్లూరి శ్రీనివాస్,వెలిశాల కమల్,బాల్మోహన్, బాధ్య నాయక్,సుందర్ వెంకన్న,శ్రీను,కళాధర్,సముద్రాలమహేష్, బోడా విక్కి,కాత్రేవుల సతీష్,రాజేష్,పరకాల కుమార్, ఆగే చిన్న వెంకన్న,నూరోద్దీన్,విజేందర్ రెడ్డి, కార్యకర్తలు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు...

# కార్మికుల ఆరోగ్య సంక్షేమం కోసం బిఎంఎస్ కృషి



**తొలి అక్షరం/జైపూర్, ఆగస్టు 20:** సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కార్మికుల ఆరోగ్య సంక్షేమం కోసం బిఎంఎస్ ముందుండి కృషి చేస్తోందని, దీర్ఘకాలిక పోరాటం ఫలితంగా జైపూర్ పవర్ ప్లాంట్ వద్ద ఈ ఎస్ ఐ డిస్పెన్సరీ/హాస్పిటల్ ఆమోదం లభించిందని బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ ప్రధాన కార్యదర్శి దుస్స భాస్కర్ లు తెలిపారు. ఈ రోజు ప్లాంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చెన్న కేశవుల చిరంజీవి భూమి కేటాయింపుపై మెమోరాండం అందజేసిన అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ, బిఎంఎస్ చేసిన విజ్ఞప్తిపై యాజమాన్యం సానుకూలంగా స్పందించి, త్వరితగతిన భూమి కేటాయింపు చర్యలు చేపడతామని హామీ ఇచ్చిందని ఆయన వెల్లడించారు. అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ,ఈ విజయానికి కారణం బిఎంఎస్ బోర్డు సభ్యుల కృషి. భవిష్యత్‌లో కార్మికుల ఆరోగ్యం, సంక్షేమం కోసం మరింత బలమైన పోరాటం కొనసాగిస్తాం" అని నొక్కిచెప్పారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీధర్, నాయకులు వెంకటేశ్వర్లు, కిషన్ రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.